వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
మంగళవారం 8, నవంబర్, 2022 16 పేజీలు

## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి



కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు

16లో..



# ఓం నమః శివాయ

## కార్తీక సోమవారం కలిసిరావడంతో మరింత శోభ

వరంగల్ కల్చరల్, ప్రభాతవార్త :

శివునికి ఎంతో ప్రీతిపాత్రమైన కార్తీకమాసం సందర్భంగా జిల్లాలోని పలు శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. కార్తీక సోమవారం పౌర్ణమి కలిసి వచ్చిన వేళ... పవిత్ర స్నానాల కోసం పెద్ద సంఖ్యలో భక్తులు నదితీరాలకు తరలివచ్చారు. కార్తీక పౌర్ణమి రోజున పరమేశ్వరుడికి నమక, చమక, మహాన్యాస ఏకదశ రుద్రాబిషేకాలు చేస్తున్నారు. భక్తుల శివనామస్మరణతో శివాలయాలు మార్మోగుతూ... ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. కార్తీక సోమవారం, పౌర్ణమి కలిసి వచ్చిన వేళ... ప్రత్యేక పుణ్యస్నానాలు ఆచరించారు. కార్తీక పౌర్ణమి రోజున పరమేశ్వరుడికి నమక, చమక, మహా న్యాస ఏకాదశ రుద్రాబిషేకాలు చేస్తున్నారు.



2లో..




2లో..

## నగదుతో ఉడాయించిన ఎస్‌బిఐ అనుబంధ మినీబ్యాంకు సిబ్బంది

- బ్యాంకులపై నమ్మకం కోల్పోతున్న ప్రజలు
- కష్టపడ్డ సొమ్మును దాచుకుంటే లూటీ చేస్తున్న అధికారులు
- బాధితులను అభ్యర్థిస్తున్న బ్యాంకు అధికారులు



మహబూబాబాద్, ప్రభాతవార్త:

ప్రతి రోజు కాయాకష్టం చేసి కూడబెట్టుకున్న సొమ్మును ప్రైవేట్ వ్యక్తులకు వడ్డీ రూపంలో ఇస్తే ఆ ఇచ్చిన డబ్బు సకాలంలో చేతికి వస్తదో రాదో అనే భయంతో కొంతమంది నిరుపేదలతో పాటు ఉద్యోగులు, నిరుద్యోగులు, సామాన్య ప్రజలు ప్రభుత్వ రంగ సంస్థలైన బ్యాంకులలో దాచుకుంటారు. అయితే గత కొన్ని సంవత్సరాలుగా ఇలాంటివి కొనసాగుతున్నాయి. ఇదే క్రమంలో బ్యాంకు అధికారులు ఈ మధ్య కాలంలో బ్యాంకుకు అనుబంధంగా మినీ బ్యాంకులను ఏర్పాటుచేసి అందులో ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం కొంతమంది సిబ్బందిని నియామకాలు చేసుకొని వారి ద్వారా ప్రజలకు లావాదేవీలు రోజువారిగా కొనసాగిస్తున్నారు.

## లక్షల్లో ఖర్చు పెట్టారు, లక్షణంగా వదిలేశారు

**అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా మండల విద్యాశాఖ కార్యాలయం నిర్లక్ష్యపు నీడలో నిద్రపోతున్న అధికారులు**




16లో..

దంతాలపల్లి, ప్రభాతవార్త:

జిల్లాలో దంతాలపల్లి గ్రామాన్ని నూతన మండల కేంద్రంగా ఏర్పాటు చేసి వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు ప్రైవేట్ భవనాలను అద్దెకు తీసుకొని విధులను అధికారులు కొనసాగిస్తున్నారు. అయితే దంతాలపల్లి మండలంగా ఏర్పడ్డ తర్వాత మొట్టమొదటిగా గత మూడు సంవత్సరాల క్రితం సుమారు రూ.20 లక్షలతో మండల విద్యాశాఖ కార్యాలయమును అధికారులు నిర్మించారు.

## ఆలస్యంగా రాక అనుమతి నిరాకరణ

### అవకాశం కోల్పోయామంటూ అభ్యర్థుల కన్నీరు

చెన్నారావుపేట, , ప్రభాతవార్త : ఉద్యోగాల భర్తీకి నిర్వహించే పరీక్షకు సమయం గడిచిపోడంతో ఆలస్యంగా వచ్చిన విద్యార్థులకు అనుమంతి లభించక వారు కన్నీరు పెట్టుకున్న సంఘటన శనివారం నెలకొంది. చుట్టు సెక్యూరిటి, అధికారుల ఖాళీల భర్తీకోసం రాష్ట్ర ప్రభుత్వ





2లో..

## ఆలస్యంగా రాక... అనుమతి నిరాకరణ

(మొదటి పేజీ తరువాయి..)

తెలంగాణ పబ్లిక్ పరీక్ష ద్వారా ఉద్యోగ భర్తీ పరీక్ష చేపట్టారు. ఈ పరీక్షా కేంద్రం స్థానిక ముగ్దుపురంలోని జయముఖి కళాశాలలో ఏర్పాటు చేశారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు పరీక్షా సమయం 9.15 నిమిషాల లోపు రావాల్సి ఉంటుంది. సమయం పూర్తి కాగానే పరీక్షా నిర్వాహకులు పోలీస్ యంత్రాంగం గేట్లు మూసివేశారు. కాగా కొంత మంది విద్యార్థులు ఆలస్యంగా పరీక్షకు రావడంతో అక్కడే నివారించారు. పరీక్షకు అరగంట ముందు రావాల్సి ఉండగా ఆలస్యంగా వచ్చిన వారికి అనుమతి లేదని పోలీసులు పేర్కొన్నారు. రవాణా సౌకర్యం సరిగ్గా లేక తమకు ఆలస్యం అయిందని వారు తమ గోడు వెల్లబోసుకున్నారు. అయినా పోలీసులు వారిని లోపలికి పంపించలేక పోయారు. ఉద్యోగ అవకాశాల కోసం నిరీక్షించిన తమకు పరీక్షకు హాజరు కాలేక పోయామని తీవ్ర నిరాశతో కన్నీరు పెట్టుకుంటూ వెనుదిరిగారు.

## లక్షల్లో ఉడాయించిన ఎస్‌బిఐ అనుబంధ మినీబ్యాంకు సిబ్బంది

(మొదటి పేజీ తరువాయి..)

అయితే గత కొన్ని రోజుల క్రితం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని రామమందిరం, బొడ్డ మధుసూధనరావు ఆసుపత్రి సమీపాన ఉన్న ఎస్‌బిఐ అనుబంధ మినీ బ్యాంకులో విధులు నిర్వహిస్తున్న ఓ వ్యక్తి రోజువారిగా ప్రజల నుండి బ్యాంకుకు సంబంధించిన లావాదేవీలు జరిపి సాయంత్రం కాలంలో ప్రజల నుండి తీసుకున్న నగదును బ్యాంకులో జమ చేసేవారు. అయితే ఇక్కడ ఏమి జరిగిందో తెలియదు కాని గత కొన్ని రోజుల క్రితం ప్రజల నుండి జమ చేసుకున్న లక్షల రూపాయల డబ్బును ఎస్‌బిఐ బ్యాంకులో జమ చేయకుండా గత మూడు రోజుల క్రితం తీసుకున్న లక్షల రూపాయలతో ఉడాయించాడు. బ్యాంకులో నగదు జమ చేసుకున్న బాధితులు అనిల్ ఉడాయించిన విషయం తెలుసుకొని వెంటనే సంబంధిత ఎస్‌బిఐ బ్యాంకు అధికారులను కలిసి ఎవరు ఎంతెంత నగదు జమ చేసుకున్నారని విషయంపై వ్రాతపూర్వకంగా ఇవ్వడం జరిగింది. ఈ సమయంలోనే కొంత మంది బాధితులకు అనిల్ అనే వ్యక్తి తన స్వంత ఖాతాకు సంబంధించిన చెక్కును కూడా ఇచ్చాడు. వెంటనే బ్యాంకుకు వెళ్లి చెక్కును డ్రా చేసుకుందామని చూస్తే అనిల్ ఖాతాలో నగదు లేకపోవడంతో లబోదిబోమంటూ కన్నీరు మున్నీరయ్యారు.

దీంతో సంబంధిత ఎస్‌బిఐ బ్యాంకు మేనేజర్ సోమవారం సెలవులో ఉండడంతో ఫీల్డ్ అధికారి మోసపోయిన బాధితులు బ్యాంకుకు వచ్చి తమ గోడును వెళ్లబుచ్చుకుంటున్న క్రమంలో ఈ విషయాన్ని ఇప్పుడే తొందరపడి ఎవరికీ చెప్పకూడదని, మీకు న్యాయం జరిగే విధంగా చూస్తామని పొంతన లేని సమాధానం చెప్పటం జరుగుతుందని బాధితులు ఆరోపించారు. ప్రైవేట్ వ్యక్తులకు కష్టపడి సంపాదించిన డబ్బులు ఇస్తే ఏమవుతాయోనని భయపడి బ్యాంకులలో భద్రంగా ఉంటాయనే నమ్మకంతో జమ చేసుకుంటే ఇలా జరుగుతుందని కలలో కూడా అనుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు కష్టపడి సంపాదించుకున్న డబ్బును మోసం చేసిన వ్యక్తి ద్వారా ఇప్పించాలని బాధితులు వేడుకుంటున్నారు.

## విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాలి : ఐటీడీఏ ఏపీఓ



భద్రాచలం(ఐటిడిఏ), ప్రభాతవార్త :
గిరిజన సంక్షేమ శాఖ, గురుకుల కళాశాల, పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు పరీక్షలు దగ్గర పడుతున్నదున వారి యొక్క ఆరోగ్య పరిరక్షణ చూసుకుంటూ పరీక్షలను సిద్ధం చేయాలని అలాగే త్వరలో జరగబోయే సిక్స్ ఇంటర్ సొసైటీ లీగ్ టోర్నమెంట్ క్రీడలకు కూడా సిద్ధం చేయడానికి సంబంధిత ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రిన్సిపాల్‌లు, ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు అందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని భద్రాచలం ఐటిడిఏ సహాయ ప్రాజెక్ట్ అధికారి(జనరల్), ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి ఆర్‌సిఓ(గురుకులం) డేవిడ్ రాజ్ అన్నారు. సోమవారం భద్రాచలంలోని ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో వివిధ ఏజెన్సీ మండలాల్లోని ఆదివాసీ గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవి, పరిపాలన అధికారి భీముతో కలిసి అర్జీలు స్వీకరించారు. ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి గౌతమ్ పొట్రు అధికారిక పనులపై అందుబాటులో లేనందున గిరిజన దర్బార్‌కు వచ్చిన అర్జీదారుల నుండి వినతి పత్రాలు తీసుకున్నామని ఆయన అన్నారు. ఐటీడీఏ పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరిస్తూ మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ సాధ్యమైనంత తొందరగా అర్హులైన గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అందేలా చూడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓ.సురేష్‌బాబు, డిటిఆర్ఓఎఫ్ఆర్ శ్రీనివాస్, ఐటిడిఏ మేనేజర్ ఆదినారాయణ, ఐటిడిఏ విభాగంలోని వివిధ శాఖల పర్యవేక్షకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలి

**-జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**

ఖమ్మం, నవంబర్ 7 ప్రభాతవార్త:
ప్రజావాణిలో సమర్పించిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ మందిరంలో నిర్వహించిన గ్రీవెన్స్‌డేలో అర్జీదారుల నుండి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఖమ్మం అర్బన్ మండలం కొత్తగూడెంకు చెందిన సత్తి వెంకన్న తనకు సర్వే నెం.252/అ1,664/అ1,662/అ1 లలో 30 కుంట భూమి మిస్సింగ్ సరేవప నెం.లుగా ఉన్నదని, అట్టి దానిని ఆమోదం కొరకు దరఖాస్తు చేసినట్లు, పరిశీలించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా, ధరణి సూపరిటెండెంట్‌ను పరిశీలనకై కలెక్టర్ ఆదేశించారు. పాతర్లపాడు గ్రామం చింతకాని మండలం నుండి జి. మరియమ్మ,ఎం.నాగమణి, సిహెచ్ మౌనికలు తాము దళితబంధు మంజూరు యూనిట్‌కు షెడ్ల నిర్మాణానికి డబ్బులు రాలేదని, మంజూరుకు కోరగా, ఎస్సీ కార్పొరేషన్ ఇడి తగు చర్యలకై కలెక్టర్ ఆదేశించారు. జల్లాకు చెందిన దివ్యాంగులు ప్రతి సంవత్సరం దివ్యాంగుల బ్యాక్‌లాగ్ ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వాలని, మహిళా శిశు సంక్షేమ శాఖ నుండి దివ్యాంగుల శాఖ వేరు చేయాలని, దివ్యాగులకు దళితబంధు వెంటనే అమలు చేయాలని, ప్రతి మొదటి శనివారం దివ్యాంగుల ప్రత్యేక గ్రీవెన్స్‌డే చేపట్టాలని కోరగా, జిల్లా సంక్షేమ అధికారికి పరిశీలనకై కలెక్టర్ ఆదేశించారు.కొణిజర్ల మండలం మేకలకుంట గ్రామం నుండి తేజావత్ అశోక్ తమ గ్రామంలో పారిశుధ్య సేవలు సరిగా లేనటు చర్యలకై కోరగా, జిల్లా పంచాయతీ అధికారిని చర్యలకై కలెక్టర్ ఆదేశించారు. ఇట్టి గ్రీవెన్స్‌డేలో అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, ఎన్.మధుసూదన్, జిల్లా రెవెన్యూ అధికారి శిరీష,ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాథ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఓం నమః శివాయ

(మొదటి పేజీ తరువాయి..)

శివాలయాలన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. సోమవారం సాయంత్రం కోటిదీపోత్సవం నిర్వహించారు. దాదాపు అన్ని దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు పాల్గొని తమ మొక్కలు చెల్లించుకున్నారు. శివునికి ఎంతో ప్రీతిపాత్రమైన కార్తీకమాసం సందర్భంగా శివాలయాల్లో పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పౌర్ణమి సందర్భంగా స్వామి అమ్మవార్లను దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. సాయంత్రం 6:30 గంటలకు ఆలయం ముందు భాగంలో జ్వాలా తోరణోత్సవం నిర్వహించారు. రాత్రి 7:30నుంచి ఆలయ పుష్కరిణి వదనద లక్ష దీపోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఖమ్మం జిల్లాలోని దాదాపు అన్ని దేవాలయాల్లో ప్రధానంగా శివాలయాలలో గుంటుమల్లేశ్వరిస్వామి దేవాలయం, రోటరీనగర్‌లోని రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయం, దుర్గాదేవి ఆలయం, వెంకటేశ్వరస్వామి దేవాలయాలు, రామాలయాలు ఇలా ప్రతి దేవాలయాల్లో కూడా భక్తులు ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. కుటుంబ సమేతంగా తరలివచ్చి ఒక్కొక్కరు 365 ఒత్తులను వెలిగించారు. నేటి మంగళవారం చంద్రగ్రహణం కావడంతో భక్తులు ఒకరోజు ముందుగానే కార్తీక సోమవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యసేవలు పొందుతున్న వారికి నాణ్యమైన ఆహారం అందించాలి: కలెక్టర్

కొత్తగూడెం, నవంబర్ 7 - ప్రభాతవార్త:
ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య సేవలు పొందుతున్న వ్యాధిగ్రస్తులకు నాణ్యమైన ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. ఈ నెల 4వ తేదీన ఇల్లెందు ఆస్పత్రిలో పర్యటించిన సందర్భంగా నాణ్యమైన ఆహారం, మెనూ పాటించడం లేదని గమనించానని, సంబంధిత కాంట్రాక్టర్‌కు షోకాజ్ నరోటీసు జారీ చేసి వివరణ తీసుకోవాలని ఆస్పత్రుల సమన్వయ అధికారిని ఆదేశించినట్లు ఆయన తెలిపారు. వర్కర్లకు సకాలంలో వేతనాలు చెల్లించాలని, వేతనాల్లో ఎటువంటి కోతలు ఉండకూడదన్నారు. వైద్య సేవలు పొందుతున్న వ్యాధిగ్రస్తులకు సూచించిన మెనూ ప్రకారం ఆహారం అందించాలని అన్నారు. ఆహార పదార్థాలు వైద్యాధికారులు తనిఖీ చేయాలని, ప్రభుత్వ వైద్యశాలల్లో వైద్యంతో పాటు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించడం కూడా చాలా ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ కుమారస్వామి, ఆస్పత్రుల సమన్వయ అధికారి రవిబాబు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్**

కొత్తగూడెం, నవంబర్ 7 - ప్రభాతవార్త:
ప్రజావాణిలో సమస్య పరిష్కారానికి అందజేసిన ధరఖాస్తులు పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు., సోమవారం కలెక్టరేట్ సమావేశాల్లో అన్ని శాఖల అధికారులో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యల ధరఖాస్తులు స్వీకరించి తక్షణ పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తిప్పనపల్లి, కొత్తగూడెం గాజులరాజం బస్తీ, మణుగూరు, ఇల్లెందు, చుంచుపల్లి ప్రాంతాల నుంచి వచ్చిన వారి నుంచి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చంద్రగ్రహణం కారణంగా పర్ణశాల దేవాలయం మూసివేత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::
మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలోని చంద్రగ్రహణం కారణంగా దేవాలయం తలుపులు మంగళవారం మూసి వేయనున్నట్లు దేవాలయ అధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 3 గంటలకు దేవాలయం తెరిచి స్వామి వారికి సుప్రభాత సేవ, ఆరాదన, ఆరగింపు తదితర కార్యక్రమాలు నిర్వహించి తెల్లవారుజాము 4.30 నుండి 7.15 నిమిషాల వరకు భక్తులకు శ్రీస్వామి వారి దర్శనం జరుగుతుందని, అనంతరం చంద్రగ్రహణం కారణంగా మంగళవారం ఉదయం 7.30 నుండి రాత్రి 7 గంటల వరకు ఆలయ తలుపులు మూసివేయడం జరుగుతుందని, ఆలయ అదికారులు తెలిపారు. అనంతరం ఆలయం శుద్ధి చేయడం సంప్రోక్షణ, ఆరాదన, ఆరగింపు కార్యక్రమాలు నిర్వహించి తిరిగి బుధవారం 5 గంటలకు శ్రీస్వామి భక్తులకు దర్శనం పునఃరుద్ధరిస్తున్నట్లు వారు తెలిపారు.

### మత్తు మందు కలిపిన పదార్థాలు ఇస్తూ

# దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్టు

**2 తులాల బంగారం స్వాధీనం**

**అపరిచిత వ్యక్తుల నుండి ఏలాంటి తినుబండరాలు,డ్రింక్సు తీసుకోవద్దు : సిఐ**

*తొర్రూరు,నవంబర్ 7,ప్రభాతవార్త*

మత్తు మందు కలిపిన పదార్థాలు ఇస్తూ,దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్టు చేయడంతోపాటు అతని వద్దనుండి 2 తులాల బంగారం స్వాధీనం చేసుకున్నామని, అపరిచిత వ్యక్తుల నుండి ఏలాంటి తినుబండరాలు, డ్రింక్సు తీసుకోవద్దని తొర్రూరు సిఐ సత్యనారాయణ తెలిపారు.సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సిఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..గత నెల 21న ఉదయం 8.30గంటల సమయాన వాసంపల్లి పున్నమ భర్త పుల్లారావు,భూపాలపల్లికి చెందిన మహిళ తన కూతురు ఇంటికి సూర్యపేటకు వెళ్ళడానికిగాను హన్మకొండ భస్టాండ్‌కు చేరుకుంది.ఈ క్రమంలో ఓంటరిగా ఉన్నదని భావించిన ఓ గుర్తు తెలియని వ్యక్తి అమేను పరిచయం చేసుకుని తాను కూడ సూర్యపేటకు వెళ్తున్ననని అమేను నమ్మించి ఆమేకు సంబందించిన సామాను మోస్తు, సహాయం చేస్తున్నట్లు నటించి,ఆమేతోపాటు



బస్సు ఎక్కి ప్రయాణం చేస్తూ, మాయమాటలు మాట్లాడుతూ దొంగలు ఉంటారండి మెడలో ఉన్న బంగారం పర్సులో పెట్టుకోండి అనడంతో నమ్మిన మహిళా అలాగే మెడలో ఉన్న బంగారం తీసి పర్సులో పెట్టుకుంది.ఈలోగా తొర్రూరు భస్టాండ్ బస్సు వచ్చింది.నమ మ్రకంగా ఉన్న సదురు వ్యక్తి మెసం చేయాలనే తలంపుతో అతనివద్ద ఉన్న మత్తు ట్యాబ్లెట్‌ను తీసి,తొర్రూరు భస్టాండ్‌లో థమ్సప్ కొని అందులో కలిపి,మీరు దూరం ను ండి వస్తున్నారు,కూల్‌డ్రింక్సు తీసుకొండని అమేకు ఇవ్వగా ఆమే మత్తు కలిపిన కూల్‌డ్రింక్ తాగడంతో మత్తులోకి జారిపోయింది.మెల్లగా ఆమే వద్దనున్న బంగారు దొంగిలించుకుని పారి పోయాడు. ఆమే మాత్రం మాటేడు స్టేజివద్ద దిగి అక్కడేపుడకుని ఉండి తెల్లారి మాటేడు గ్రామస్తుల సహాకారంతో అస్పటల్‌లో చూయించి కుని అనంతరం ఈ విష యాలకు తన కూతురు,కుమారులకు చెప్పడంతో ఆమే పూర్తిగా కొలుకున్న తరువాత అక్టోబర్ 27న(గత నెల 27న) బాదితు రాలు తనకు జరిగిన అన్యా యాన్ని తెలుపుతూ తొర్రూరు పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేయగా,ఈ కేసును ఛేదించడాన్ని చాలెంజ్‌గా తీసుకున్న పోలీసులు సిసి పుటేజీల ఆదారంగా పరిశీలిస్తూ కేసు ధర్యాప్తు ప్రారంభి ంచారు.సిసి పుటేజీలో ఉన్న వ ్యక్తి పోలికలతో ఉన్న వ్యక్తి తొర్రూరు భస్టాండ్ వద్ద అనుమా నస్పదంగా తిరుగు తుండగా అవ ్యక్తిని పట్టుకుని విచారించగా తనపేరు సమయమంతుల వెంకటేశ్వర్‌రావు తండ్రి పుల్లారావు కులం వైశ్య,కొత్తగూడెం జిల్లాకు చెందిన వ్యక్తిగా తెలిపుతూ..గతంలో ఇలాంటి నేరం కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో చేసినట్లు ఒప్పుకున్నట్లు తెలిపాడని తెలిపారు.నిందితుని నుండి 2తులాల బంగారంతోపాటు మత్తుకు ఉపయోగించే ట్యాబెట్లను స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్లు తెలిపారు.ఈ కేసును త్వరిత గతిన ఛేదించిన ఎస్సై సతీష్,ఎస్సై రాజు, పోలీసులు సాయికృష్ణ, విజేందర్‌లను తొర్రూరు డిఎస్పీ రఘుబాబు, సిఐ సత్యనారాయణ అభి నందించారు.

# రౌడీషీటర్లపై కఠిన చర్యలు

**నగరంలోని రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశాం**

**భూదందాల్లో, సెటిల్ మెంట్లకు పాల్పడితే కఠిన చర్యలు**

**కౌన్సెలింగ్ కు హజరు కానీ రౌడీషీటర్లపై ప్రత్యేక చర్యలు**

**వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ అశోక్ కుమార్**

*వరంగల్ క్రైమ్ నవంబర్ 7ప్రభాతవార్త:*

వరంగల్ కమీషనరేట్ పనిధిలో గ్రేటర్ వరంగల్ నగరంలో రౌడీషీటర్లపై కఠిన చర్యలు తప్పవని వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ అశోక్ కుమార్ హెచ్చరించారు. సోమవారం వరంగల్ డివిజన్లలో ఇంతే జార్ గంజ్ పోలీసు స్టెషన్ పరిధిలో దారి దోపిడీకీ పాల్పడుతున్న దొంగల ముఠాను వరంగల్ ఎసీపీ కలకోట గిరికుమార్ అదే:ఆల మేరకు ఇంతేజార్ గంజ్ ఇన్స్‌పెక్టర్ డి.మల్లేష్ యాదవ్ అధ్వర్యంలో అదుపులోకి తీసుకున్నారు. వారి నుండి ఒక స్మార్ట్ ఫోన్, నగదు, బంగారు ఉంగరాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్బరా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వరంగల్ సెంట్రల్ జోన్ డిసీపీ అశోక్ కుమార్ మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలు అధికంగా జరుగుతున్నాయని వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యాంకుల పేరుతో, ఆన్లైన్ ఆర్డర్ పేరుతో ఎవరు కాల్ చేసి మీ మొబైల్‌కు వచ్చే ఓటిపి చెప్పమని అడిగితే నిరాదరణ చేసుకున్నాకే చెప్పాలని, బ్యాంకుల వారు ఫోన్ చేసి ఓటిపి అడిగే పరిస్థితులు తక్కువగా ఉంటాయని అన్నారు



**రౌడీ షీటర్లపై పిర్యాదు:**

పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు డీసీపీ సమాధానం ఇస్తూ రౌడీ షీటర్లపై ఎలాంటి పిర్యాదు వచ్చినా కచ్చితంగా విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని, రౌడీ షీటర్లపై ఎప్పటికప్పుడు స్థానిక పోలీసులు నిఘా పెడుతున్నారని అన్నారు. రౌడీ షీటర్లను ఎలాంటి బూకబ్జాల్లో సెటింల్ మెంట్ల విషయంలో తల దూర్చినా క్షమించే పరిస్థితులు లేవని, ఒక వేళ అలాంటివి నిర్ధారణ అయితే కచ్చితమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రౌడీషీటర్లకు రాజకీయ అండదండలు ఉన్నా ఇంకా ఎలాంటి సపోర్ట్ ఉన్నా ప్రజల జోలికి వచ్చినట్టు రుజువైతే సిరియస్ పరిణామాలు ఉంటాయని పేర్కొన్నారు. స్థానిక పోలీసులు కౌన్సిలింగ్ కు పిలిచిన ప్రతీసారి రౌడీషీటర్లు క్రమం తప్పకుండా హజరు కావాల్సి ందేనని ఒక వేళా అందుబాటులో లేని వారు అందు బాటులోకి వచ్చాక స్థానిక పోలీ సులకు కనిపించాలని లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**మాజీ కార్పొరేటర్ల పై చర్యలు:**

మాజీ కార్పొరేటర్లు ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఊకుకోబోమని హెచ్చరించారు. ప్రజా సేవ ముసుగులో ఎలాంటి అక్రమాలకు పాల్పడినా చట్టం తన పని తాను చెసుకుంటూ పోతుందని నగరంలో చాలా మందిపైన కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రజలు అపోహ పడకూడదని ఎవరికైనా ఇబ్బందులు కలిగితే స్థానిక పోలీసులను సంప్రదించి వచ్చని సత్వరమే నాయ్యం చేయడానికి కృషి చేస్తామని అన్నారు. ఎవరికైన ఇబ్బందులు కలిగినా ఉన్నత అధికారులను ఆశ్రయించ వచ్చని తప్పకుండా న్యాయం చేస్తామని హామీఇచ్చారు. ఇ సమావేశంలో వరంగల్ డివిజన్ ఏసీపీ కలకోట గిరికుమార్, ఇంతే జార్ గంజ్ ఇన్స్‌పెక్టర్ డి.మల్లేష్ యాదవ్, ఎస్సై.బి.శివ కుమార్, మట్వాడా ఇన్స్‌పెక్టర్ సీహెచ్. రమేష్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

*ఏటూర్‌నాగారం, నవంబర్ 7, ప్రభాతవార్త:*

అనారోగ్య పరిస్థితిని తాళలేక ఓ వ్యక్తి ఫ్యాన్‌కు ఉరి పెట్టుకొని మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ... ఏటూర్‌నాగారం గ్రామానికి చెందిన కప్ప మల్లయ్య తండ్రి జమ్ములు వయస్సు (55) గత కొంతకాలంగా టి.బి వ్యాధితో బాధపడుతూ జీవితంపై విరక్తి కలిగి తన ఇంట్లో మధ్యాహ్నం 12.గంటల సమయంలో ఫ్యాన్‌కు టవల్‌తో ఉరి పెట్టుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుని భార్య కప్ప రత్తాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి. రమేష్ తెలిపారు.






## బైండోవర్ ఉల్లంఘించిన వ్యక్తులకు జైలు శిక్ష

*గూడూరు, నవంబర్ 7, ప్రభాతవార్త*

అక్రమంగా గుడుంబా వ్యాపారం చేస్తూ బైండోవర్‌ను ఉల్లంఘించిన ముగ్గురు మహిళలకు తహసిల్దార్ అశోక్‌కుమార్ జైలు శిక్ష విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు గూడూరు ఎక్సైజ్ సిఐ ఎన్.భిక్షపతి తెలిపారు. పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతానికి చెందిన కురింద పుష్ప, దోమ రాణి, దోమ స్వరూపలు గుడుంబా వ్యాపారం చేస్తున్న క్రమంలో గతంలో గూడూరు తహసిల్దార్ ముందు బైండోవర్ చేయడం జరిగిందని, అయితే బైండోవర్ నియమాలను ఉల్లంఘించి ఈ మహిళలు మళ్లీ గుడుంబా వ్యాపారం చేస్తూ పట్టు బడ్డారని తెలిపారు. ఈ మేరకు వీరిని అరెస్టు చేసి సోమవారం తిరిగి తహసిల్దార్ అశోక్‌కుమార్ ముందు ప్రవేశ పెట్టగా వారికి జైలు శిక్ష విధించడంతో ముగ్గరిని ఎక్సైజ్ ఎస్ఐ జయశ్రీ ఆధ్వర్యంలో అదేరోజు ఖమ్మం సెంట్రల్‌జైలుకు తరలించినట్లు తెలిపారు. ముగ్గిరిలో ఒకరికి ఒక సంవత్సరం, ఒకరికి 5 మాసాలు, మరొకరికి 57 రోజులు జైలు శిక్ష విధించారని సిఐ తెలిపారు. బైండోవర్‌ను ఉల్లంఘించి వ్యవహరించే వారికి ఈ విధమైన శిక్షలు తప్పవని ఆయన తెలిపారు.

## ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు

*నెక్కొండ, నవంబర్ 7, ప్రభాతవార్త*



మండలంలోని చెరువు ముందు తండా గ్రామపంచాయతీ శివారులో అడవిశాఖ భూములలో అక్రమంగా చెట్ల నరివేతకు పాల్పడిన ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు నర్సంపేట అటవీశాఖ రేంజ్ అధికారి బి.రమేష్‌తెలిపారు. చెరువు ముందు తండా శివారులో అడవి ప్రాంతంలో చెరువు ముందు తండాకు చెందిన ముగ్గురు వ్యక్తులు బానోతు రమేష్, భూక్య పుల్‌సింగ్, అజ్మీర శ్రీనులతో పాటు మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం గుండెంగ గ్రామానికి చెందిన భూక్య చందర్ జీ.బానోతు వెంకన్నపై నెక్కొండ పోలీసులకు పిర్యాదు చేయగా విచారణ జరిపి కేసు నమోదు చేసినట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా నర్సంపేట రేంజ్ అధికారి రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీ ఇటీవల పోడు రైతులకు హక్కు పత్రాలను కల్పించేందుకు గాను చేపట్టిన సర్వేలో అదనపు భూమిని చేర్చుకునేందుకు కొందరు వ్యక్తులు ఇలాంటి అక్రమ చర్యలకు పాల్పడిన వారిపై నెక్కొండ పారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సరిత నేతృత్వంలో ఫారెస్ట్ బీట్ అధికారి లావుడ్య పూల్యా, అక్రమాలను గురించి స్థానిక పోలీస్టేషన్లో పిర్యాదు చేశారు. ఫారెస్టు ప్రాంతంలో జరిగిన అక్రమాలపై నెక్కొండ పోలీసులు విచారణ జరిపి సంబంధిత వ్యక్తులపై నెక్కొండ పోలీసులు విచారణ జరిపి సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సరిత, బీట్ ఆఫీసర్ పూల్యా, ఫారెస్ట్ వాచర్లు, యాకయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోతుల గులాటాలో పక్కన ఉన్న వ్యక్తిపై దాడి

*నెక్కొండ, నవంబర్ 7, ప్రభాతవార్త*



నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామానికి చెందిన నాగెల్లి రామచంద్రయ్య అనే వృద్ధుడు ఇంటిదగ్గర ఉన్న సమయంలో కోతులు మంద ఆయన మీదుకు దాడి చేశాయి. భయంతో పరుగు తీసిన వృద్ధుడిని మూడు కోతుల మీద పడి కరిసాయి కోతుల దాడిలో వృద్ధుడి ఎడమ కాలు తోడ నరం, కూడి కన్ను పైన ఇంకా పలుచోట్ల గాయపరిచాయి. గాయాల పాయాలైన రామ చంద్రయ్య స్పృహ కోల్పోయి పడి పోయాడు. విషయం తెలిసిన తన కుమారుడు రాజు హుటాహుటిన దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తరళించాడు. అక్కడ సరైన సదుపాయాలు లేక వరంగల్ ఎంజిఎంకి తీసుకువెళ్లారు. అప్పటి వరకు రామచంద్రయ్య స్పృహలో లేడు. గ్రామంలోని ఇప్పటికే చాలా సందర్భాల్లో కోతుల దాడిలో పలువురు గాయాల పాలయ్యారు. ఇట్టి విషయాన్ని దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు తగిన పరిష్కారం చేయాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.




# భక్తి శ్రద్ధలతో కార్తీక పౌర్ణమి వేడుకలు

**-శివనామస్మరణలతో మార్మోగిన శివాలయాలు**

**- విశేషంగా దీపారాధనలు**

**- ఆలయాల వద్ద భక్తుల రద్దీ**

*పరకాల, నవంబర్ 7, ప్రభాతవార్త*

కార్తీక పౌర్ణమి పర్వదిన వేడుకలు పరకాల డివిజన్ ప్రజలు సోమవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయాన్నే ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం దీపారాధన చేశారు. దీంతో గ్రామాల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. కార్తీకమాసంలో పర్వదినమైన కార్తీక పౌర్ణమిని భక్తులు భక్తి శ్రద్దలతో నిర్వహించుకున్నారు. చంద్రుడు పౌర్ణమి రోజున కృతిక నక్షత్రంలో సంచరించే పుణ్యమైన రోజును విశేషంగా నిర్వహించుకున్నారు. విష్ణువు, మహేశ్వరులకు అత్యంత ప్రీతికరమైన కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని శివాలయాల్లో పెద్ద ఎత్తున భక్తులు పూజలు చేశారు. కార్తీక పౌర్ణమి నాడు శివకేశవులను ఇరువురిని పూజిస్తే విశేష



ఫలితాలు చేకూరుతాయని నమ్మకం ఉండడంతో ఆలయాలకు భక్తులు పోటెత్తారు. కార్తీక పౌర్ణమిని రాసపూర్ణిమ, దేవదీపావళి అని కూడా వ్యవహరించే క్రమంలో ఆలయాల్లో దీపతోరణాలు, కాంతులు విరజిమ్మాయి. వేకువ జామున నాలుగు గంటల నుంచే విశేష పూజలు, దీపారాధలను చేసే భక్తులతో శివాలయాలు కిటకిటలాడాయి. పలు చోట్ల ఆలయాల్లో పరమేశ్వరునికి అభిషేకాలు నిర్వహించారు. కొన్ని చోట్ల ప్రత్యేకంగా వ్రతాలు చేసి తమ భక్తి ప్రవత్తులను చాటుకున్నారు. విశేష పూజలతో, దీపారాధనలతో ఆలయాలు ఆధ్యాత్మిక శోభతో కళకళలాడాయి. రు ద్రాభిషేకాలు, రుద్రపూజలు, లక్షబిల్వ దళార్చనలతో పాటు ఆలయాల్లో అమ్మవారికి కుంకుమ పూజలు కొన్ని చోట్ల చేశారు. శివాలయాల్లో ఉసిరి కాయపై వత్తులు పెట్టి దీపాలు వెలిగించారు. నువ్వుల నూనె, ఆవు నెయ్యి, కొబ్బరినూనె, నెయ్యి, ఆవునూనెలతో దీపాలు వెలిగించాలి. కొన్ని చోట్ల మట్టి దీపాలు వెలిగించగా, మరికొన్ని చేట్ల కొబ్బరి చిప్పలో ఆవు నెయ్యి పోసి దీపాలు వెలిగించారు. పట్టణంలోని చెన్నకేశవస్వామి ఆలయం, అయ్యప్పస్వామి ఆలయం, శివాలయం, గుడిమిట్ట ఆలయాల్లో వేకువ జాము నుంచే భక్తులు దీపారాధనలు నిర్వహించారు. అదేవిధంగా మల్లక్కపేటలోని భక్తాంజనేయస్వామి ఆలయం, రామాలయం, దక్షిణముఖాంజనేయ స్వామి ఆలయాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విశేష పూజలు చేశారు.



## కన్నుల పండుగగా సామూహిక సత్యనారాయణ వ్రతం

*పరకాల, నవంబర్ 7, ప్రభాతవార్త*



పట్టనంలోని భవానీ కుంకుమేశ్వరస్వామి ఆలయం సోమవారం భక్తులతో కిటకిటలాడింది. కార్తీక పౌర్ణమి సందర్భంగా ఉదయం నుండి సాయంత్రం వరకు దేవస్థాన ప్రాంగణం భక్తజనంతో కిటకిటలాడింది. భక్తులు ఉదయం నుండే వేలాదిగా తరలివచ్చి, దీపారాధనలు చేస్తూ మొక్కలు చెల్లించుకున్నారు. దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో దర్శనానికి ఇబ్బందులు కలుగకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా వేదపండితులతో ఆలయాల వద్ద నిత్యాభిషక్తాలు, కుంకుమార్చనలు, హోమయజ్ఞాలు నిర్వహించారు. పంచామృతాభిషేకం, పుష్పలంకరణ, మహాహారతి, మంత్రపుష్పం, కుంకుమయజ్ఞాలు, హోమ యజ్ఞాలతో వేద పండితులు, అర్చకులు మంత్రోచ్చారణల మధ్య పూజలు నిర్వహించారు. ఉదయం ఆరుగంటల నుండి పది గంటల వరకు భక్తుల సంఖ్య వేలల్లో ఉండగా, జంటగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు చేపట్టారు. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని కుంకుమేశ్వర దేవస్థానంలో పల్లికాయల శంకర్ లింగం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు, అర్చకులు కోమాళ్లపల్లి నాగభూషణశర్మ, సంపత్‌కుమార్ శర్మ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## డిజిటల్ హిందూ సమ్మేళనం విజయవంతం చేయాలి

*పరకాల, నవంబర్ 7, ప్రభాతవార్త*

పరకాల పట్టణంలోని లలితా కన్వెన్షన్ హాల్ లో ఈ నెల 10న నిర్వహించే డిజిటల్ హిందూ సమ్మేళనం విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి కార్యక్రమ నిర్వాహకులు బాస్కర్ల గంగాధర్ రావు అన్నారు.పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి నివాసంలో సోమవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశం, ధర్మం, సంస్కృతి సమాజం గురించి నేటి యువత ఆలోచించాలని అన్నారు.సమ్మేళనంలో జాతీయ,రాష్ట్ర నాయకులు పాల్గొంటారని,పరకాల నియోజక వర్గంలోని హిందూ ధార్మిక సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు మార్త భిక్షపతి, 22వ కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య రూరల్ అధ్యక్షులు పుట్ట రవీందర్, ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్, కుక్కల విజయ్, జిల్లా చేనేత సెల్ కో-కన్వీనర్ దార్న నారాయణదాసు, సీనియర్ నాయకులు, పరకాల ఇన్‌చార్జి మేకల రాజీవారు, మారేడు కొండ భాస్కరాచారి, దంచరా సత్యనా రాయణ, ఏవీపీ నగ కార్యదర్శి వావిలాల వెంకటరమణ, బిజెవైఎం రాష్ట్ర నాయకులు ఎండి గాలిబ్, నగర కమిటీ బిజెపి పట్టణ కోశాధికారి మంతెన సంతోష్, ఉపాధ్యక్షులు మిడిదొడ్డి నరేష్, పిట్ట కిషోర్ పాల్గొన్నారు.



## కేసిఆర్ నాయకత్వాన్ని బలపరిచిన మునుగోడు ప్రజలు

**- బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మార్క రఘుపతిగౌడ్**

*పరకాల, నవంబర్ 7, ప్రభాతవార్త*



ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వం మునుగోడు ప్రజలు బలపర్చారని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మార్క రఘుపతిగౌడ్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మతతత్వ పార్టీ బిజెపిని మట్టి కరిపించి టిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టిన మునుగోడు ప్రజలకు కృతజ్ఞతలు తెలపుతున్నానన్నారు. 18వేల కోట్ల కాంట్రాక్టుకు అమ్ముడుపోయిన రాజగోపాల్‌రెడ్డికి కర్రు కాల్చి వాత పెట్టిన మునుగోడు ప్రజలు డబ్బులతో ఏమైనా చేస్తాం, మతం పేరుతో, కులం పేరుతో మానవత్వ సంబంధాలను చంపేస్తాం, ఆరాచకాలు సృష్టించైనా అధికారంలోకి వస్తామని చెప్పి ఆశ పెడుతున్న బిజెపికి మునుగోడు తీర్పుతోనైనా బుద్ది తెచ్చుకోవాలన్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసిన ఆదాని, అంబానీల ఆస్తులు పెంచడం మీద ఉన్న శ్రద్ధ దేశ ప్రజల మీద బిజెపికి లేదని ఆరోపించారు. రాష్ట్రంలో రైతులు పడించిన ధాన్యం కొనుగోలు చేయాలని చెప్పి రాష్ట్ర వ్యాప్తంగా, డిల్లీలో ధర్నా చేసిన కూడా రైతులు పండించిన వడ్లను కొనుగోలు చేయని బిజెపి, ఎమ్మెల్యేలకు కొనుగోలు చేసి ప్రభుత్వాలను కూలగొట్టాలనుకుంటుందన్నారు. బిజెపి దేశంలో ప్రభుత్వ సంస్థలన్నింటిని ధ్వంసం చేస్తూ పెట్రోల్, డిజిల్ ధరలు రోజు రోజుకు పెంచుతూ సామాన్యుడి నడ్డి విరుస్తున్నదన్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ది పనులను చేసి ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ మునుగోడులో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించిన మునుగోడు ప్రజలకు కృతజ్ఞతలు తెలుపున్నామన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏపీఓకి వినతి పత్రం అందజేత

*పర్వతగిరి, నవంబర్ 7, ప్రభాతవార్త*

పంచాయతీ ఉద్యోగుల కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పర్వతగిరి మండలం కేంద్రంలో సోమవారం గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికుల మండల కమిటీ ఆధ్వర్యంలో మండల ఏపీఓ పాక శ్రీనివాస్‌కి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది.అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నకిరేకంటి రామచందర్ మాట్లాడుతూ ఆదివారం పండుగ సెలవులు అమలు చేయాలని మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని రెండు జతలబట్టలు,చెప్పులు,సబ్బులు,కొబ్బరి నూనె, అలాగే పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రామచందర్ మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా ఉండి భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సిఐటియూ) మండల అధ్యక్షులు నకిరేకంటి రామచందర్, ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ వెంకన్న, సహాయ కార్యదర్శి చిదురు రజిని బాబు, ఉపాధ్యక్షులు ఈదుల వెంకన్న, శ్రీకాంత్, కుమారస్వామి, మహేందర్, దీనమ్మ, లక్ష్మణ్ పాల్గొన్నారు.



## మునుగోడులో బిజెపిదే నైతిక విజయం

**మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి**

*పరకాల, నవంబర్ 7, ప్రభాతవార్త*

మునుగోడు ఉప ఎన్నికల్లో నైతిన విజయం బిజెపిదే అని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి అన్నారు. సోమవారం ఆయన నివాసంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ మంత్రులు, ఎమ్మెల్యేలందరు మునుగోడులో తిష్టవేసి, ప్రచారం చేశారని చెప్పారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేశారని మండిపడ్డారు. ఉప ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రజాస్వామ్యాన్ని ఖూని చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో బిజెపి పుంజుకుంటోందని, వచ్చే ఎన్నికల్లో బిజెపి గెలుపు ఖాయమన్నారు. కేసిఆర్ రాష్ట్రాన్ని



అప్పుల రాష్ట్రంగా మార్చారని ఆరోపించారు. గత ఎనిమిదేళ్లలో టిఆర్ఎస్ నాయకులు సొంత ఆస్తులను మాత్రమే పెంచుకున్నారని చెప్పారు. కమ్యూనిస్టు పార్టీలతో పొత్తు పెట్టుకోవడం వల్ల, పోలీసుల సహకారంతో టిఆర్ఎస్ గెలిచిందన్నారు. పోలింగ్ రోజు కూడా ఇతర నియోజకవర్గాలకు చెందిన టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మునుగోడులో తిష్టవేసి విచ్చలవిడిగా ఓటర్లకు డబ్బులు పంచిపెట్టారని ఆరోపించారు. మునుగోడులో టిఆర్ఎస్ గెలుపుకు కేటిఆర్ గొప్పగా చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ప్రలోభాలతోనే ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ గెలిపించదన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి, రాజవీరు కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య, రాష్ట్ర నాయకులు దేవునూరి మేఘనాథ్, పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శులు గాజుల నిరంజన్, కుక్కల విజయ్, మండల అధ్యక్షులు పుట్ట రవీందర్, సీనియర్ నాయకులు భాస్కరాచారి, దంచనాల సత్యం, పట్టణ ఉపాధ్యక్షులు మిడిదొడ్డి నరేష్, పిట్ట కిషోర్, చేనేత సెల్ కో కన్వీనర్ ధర్నా నారాయణదాసు, ఏబీవీపీ కార్యదర్శి వావిలాల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వికలాంగుల బాలుర వసతి గృహ స్థలాన్ని కాపాడాలి



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

ప్రభుత్వ వికలాంగుల బాలుర వసతిగృహ స్థలాన్ని కబ్జాదారుల నుండి కాపాడాలని ప్రభుత్వ చీఫ్‌విప్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ వినతిపత్రాన్ని అందించారు. గతంలో ప్రభుత్వంతో మాట్లాడి వికలాంగుల కొరకు నూతన వికలాంగుల వసతి భవన నిర్మాణం కొరకు కోటి, 60లక్షల రూపాయలను మంజూరు చేసి వికలాంగులను నూతన భవనాన్ని నిర్మించినందుకు వికలాంగులందరి తరుపున ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. కాని ప్రభుత్వ వికలాంగుల బాలుర వసతి గృహ స్థలాన్ని కొంత మంది వికలాంగులను భయపెట్టి గత 15 సంవత్సరాల నుండి ఆక్రమించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారని ప్రభుత్వం స్థలాన్ని కాపాడాలని వికలాంగులందరు జిల్లా అధికారులకు, మహిళా, శిశు, విలకాంగుల సంక్షేమ శాఖకు విన్నవించుకున్న ఎలాంటి లాభం లేదన్నారు. వికలాంగుల బాలుర హాస్టల్ ప్రహారి గోడకు మంగళవారం అర్ధరాత్రి జేసీబీతో వచ్చి వికలాంగులను భయపెట్టించి గోడను కూలగొట్టారు. ఈ స్థలం మాది అని అక్రమ తవ్వకాలు చేసి నిర్మాణాలు చేస్తున్నారు. ఎమ్మెల్యే వెంటనే స్పందించి దివ్యాంగులను వెంట పెట్టుకొని కలెక్టర్ క్యాంపు ఆఫీసులో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, జీడబ్ల్యూఎంసీ కమీషనర్ ప్రావీణ్య కల్పించి ఇలాంటి అక్రమాలను, కబ్జాదారులను సహించేదిలేదని తప్పకుండా దివ్యాంగులకి న్యాయం చేస్తనని, ఎల్లుండి ఎమ్మెల్యే, కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ కమీషనర్‌ని తీసుకొని హాస్టల్ సందర్శనకు మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం తెలంగాణ జాగృతి వికలాంగుల విభాగం, హనుమకొండ జిల్లా అధ్యక్షులు డా.లింగుదారి రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అధ్యక్షులు నడిపల్లి శ్రీధర్‌రావు, విజేందర్, రాజు, విజయ, భాస్కర్, నెక్కొండ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు అక్రిడిటేషన్ రద్దు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ధర్నా



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

అవినీతి అధికారులపై వార్తలు రాసిన జర్నలిస్టు అక్రిడిటేషన్ రద్దు చేస్తామని జారీ చేసిన షోకాజ్ నోటీసును వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో వరంగల్ కలెక్టరేట్ ఎదుట సోమవారం జర్నలిస్టులు ధర్నా నిర్వహించారు. టీయూడబ్ల్యూజే(ఐజేయు) వరంగల్, హనుమకొండ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించిన కలెక్టర్ గోపికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐజెయూ నాయకులు మాట్లాడుతూ అవినీతి వ్యతిరేక వార్తలు రాస్తే అక్రిటేషన్‌లు రద్దు చేస్తారా అని ప్రశ్నించారు. ఉపాధ్యాయుల బదిలీల్లో వరంగల్ డీఈటీ వాసంతి అక్రమాలకు పాల్పడ్డారని సెప్టెంబర్ 15న సస్పెన్షన్ల పర్వం కాసుల వర్షం అనే శీర్షికను కథనం ప్రచురితం అయిందని డీఈవో వాసంతి వివరణ కూడా జోడించి.. విలేకరి రాజన్న వార్త రాశారని, అయితే ఈ కథనంపై డీఈవో వాసంతి .. తనపైన ఉద్దేశపూర్వకంగానే కథనం రాశారని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారన్నారు. డీఈవోపై వచ్చిన అక్రమాలపై విచారణ జరపాల్సిన కలెక్టర్ ఆపని చేయకుండా.. ఆంధ్రజ్యోతివ ఇలేకరి అక్రడిటేషన్ కార్డు రద్దు చేయాలని షోకాజ్ నోటీసులు ఇవ్వడం సరికాదన్నారు. తక్షణమే అట్టి నోటీసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అయితే కలెక్టర్ గోపి స్పందిస్తూ నోటీసులను ఉపసంహరించుకునే అంశాన్ని పరిశీలిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే(ఐజెయు) రాష్ట్ర కార్యదర్శి గాడిపెల్లి మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుంటి విద్యాసాగర్, వరంగల్, హనుమకొండ జిల్లాల అద్యక్ష కార్యదర్శులు రామ్‌చందర్, గడ్డం రాజిరెడ్డి, దుర్గాప్రసాద్, తోట సుధాకర్, జాతీయ కౌన్సిల్ సభ్యులు సంగోజు సాయిరాం, పొడిశెట్టి విష్ణువర్ధన్, ఎస్.అంజన్‌రావు, ఎస్ తిరుపతిరెడ్డి, నంబూద్రిపాద్, అలువాల సదాశివుడు, జన్ను స్వామి, బోళ్ల అమర్, నరేందర్, దండు మోహన్, టి.రవి, వెంకటేశ్వర్లు, ఎండి. షంషుద్దీన్, వంగ రమేష్, కామిశెట్టి రాజు, ప్రదీప్, సతీష్, భీమప్ప తదితరులు పాల్గొన్నారు.

# చెకుముకి సైన్స్ సంబరాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

శాస్త్రీయ సమాజ నిర్మాణంలో జన విజ్ఞాన వేదిక కృషి అభినందనీయమని హన్మకొండ జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు అన్నారు. చెకుముకి సైన్స్ సంబరాలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను సోమవారం నాడు ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ చైతన్య కార్యక్రమాలు మూడనమ్మకాలు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై జన విజ్ఞాన వేదిక ప్రజలను చైతన్యం చేయడం అభినందనీయం అన్నారు. జేవివి రాష్ట్ర నాయకులు నిట్ ప్రొఫేసర్ కే.లక్ష్మారెడ్డి మాట్లాడుతు విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించి వారిలోని సృజనాత్మక శక్తులను వెలికి తీయడానికి శాస్త్రీయ ఆలోచనలు, పరిశీలన శక్తిని పెంపొందించడానికి అధ్యనాన్ని, శాస్త్రీయ దృక్పథాన్ని అవవరచడం ద్వారా శాస్త్రవేత్తలుగా ఎదగడానికి తోడ్పడే విధంగా సైన్స్ సంబరాల కార్యక్రమం రూపొందించామని తెలిపారు. హనుమకొండ జిల్లా అధ్యక్షులు నిట్ ఆచార్యులు కాశీనాథ్ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో ఈ నెల 18న మండల స్థాయిలో 22న, జిల్లా స్థాయిలో 27న చెకుమఖి సైన్స్ ప్రతిభా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల వేణు, జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు, డాక్టర్ రాములు, ప్రొఫేసర్ ఉమామహేశ్వరరావు, కనకాచారి, మురళిమోహన్, శ్రీనివాస్

# సౌబర్ మోసాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి



చెన్నారావుపేట, నవంబర్ 7, ప్రభాతవార్త

అంతర్జాలంలో జరిగే సైబర్ మోసాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని నెక్కొండ సిఐ హతిరామ్ అన్నారు. స్థానిక ముగ్ధుంపురంలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు సోమవారం సైబర్ నేరాలు, మోసాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న సొఐ మాట్లాడుతూ విద్యార్థులు తమయొక్క మొబైల్ ఫోన్‌లకు వచ్చే పలు గుర్తు తెలియని సమాచారం జోలికి వెళ్లవద్దన్నారు. కొంత మంది సైబర్ మోసగాళ్లు, విద్యార్థులు ఇలాంటి అపోహలు నమ్మవద్దన్నారు. ఇంజనీరింగ్ కళాశాలలో ప్రవేశం పొందిన విద్యార్థులు చదువులపైన దృష్టి సారించాలన్నారు. ర్యాగింగ్‌లు చేసి కేసుల పాలు కావద్దన్నారు. అంతేగాక మారుతున్న శాస్త్రసాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొనిఉన్నతలక్ష్యాలు చేరుకోవాలన్నారు. చెన్నారావుపేట ఎస్ఐ మహేందర్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, కళాశాల యజామాన్యం శంకర్‌రెడ్డి, హమీద్‌పాషా, ఇన్‌చార్జి ప్రొఫేసర్ విష్ణు, రజినికుమార్, జవహార్, సందాని, వెంగల్‌రావు తదితరులు ఉన్నారు.




## భారత్ జూడో ముగింపు యాత్రలో బొంపల్లి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



రాహుల్‌గాంధీ తెలంగాణలో చేపట్టిన భారత్‌జోడో యాత్ర ముగింపు కార్యక్రమం సోమవారం కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలో సాగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులతో కలిసి రాహుల్‌గాంధీకి రైతు నాగలిని అందించినట్లు వరంగల్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ తెలిపారు. భారత్ జోడో యాత్రలో తెలంగాణ ప్రజలు, రైతులు, యువకులు, మహిళలు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేసేందుకు దేవేందర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు జిల్లాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## పభుత్వ పాఠశాలలను భలోపేతం చేయాలి

దుగ్గొండి, నవంబర్ 7, ప్రభాతవార్త



గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలను భలోపేతం చేసేవిధంగా నిరంతరం కృషి చేయాలని స్థానిక సర్పంచ్ ఓడేటి తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని తొగర్రాయి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సోమవారం బెల్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఉచిత విద్య మధ్యాహ్న భోజనం ఉపకార వేతనం, రవాణా సౌకర్యం ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. విద్యార్థులు దూరప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న పాఠశాలలను కాపాడుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బోగోజు నాగేశ్వరచారి, ఉపాధ్యాయులు రమాదేవి, ఈదుల వీరస్వామి, వీరయ్య, పద్మ, తిరుపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## పలుగ్రామాల్లో టీకాల కార్యక్రమం

చెన్నారావుపేట, నవంబర్ 7, ప్రభాతవార్త



మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం విద్యార్థులకు టీకాల కార్యక్రమం కొనసాగింది. విద్యార్థుల్లో దనుర్వాతం, కంట సర్పి నివారణకు గాను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ 10, 16 సంవత్సరాల వయసు కలిగిన విద్యార్థులకు ప్రత్యేక టీకాల కార్యక్రమం చేపట్టింది. ఇందులో భాగంగానే మండలంలోని పలు ఆరోగ్య ఉపకేంద్రాల్లో అర్హులైన వారందరికి వైద్యసిబ్బంది టీకాలు అందించారు. తొలి రోజు పది సంవత్సరాల వయసు కలిగిన 120మందికి, 16 సంవత్సరాల వయసు కలిగిన 110మందికి వ్యాధి నిరోదక టీకాలు ఇవ్వడం జరిగిందని వైద్యాధికారిని ఉషారాణి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేలా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.




## జన సేన అధినేత పవన్ కళ్యాణ్‌కి కేంద్ర ప్రభుత్వం జెడ్ ప్లెస్ కేటగిరి భద్రత కల్పించాలి

నర్సంపేట, నవంబర్ 7, ప్రభాతవార్త

ఇటీవల జన సేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ హత్యకు కుట్ర పన్నుతున్నారని కేంద్ర నిఘా వర్గాల వద్ద ఆధారాలు లభించినట్లు పవన్ హత్యకు 250 కోట్లు సఫారి చేతులు మారినట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో జనసేన పార్టీ నాయకుడు మేరుగు శివకోటి యాదవ్ స్పందిస్తూ కేంద్ర ప్రభుత్వం వెంటనే తమ ప్రియతమ నాయకుడు పవన్ కళ్యాణ్‌కి జెడ్ ప్లెస్ కేటగిరి భద్రత కల్పించాలని నర స ంపేట నియోజకవర్గ జన సేన పార్టీ తరపున విజ్ఞప్తి చేశారు. అలాగే సోమవారం ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు తమ నాయకుడు పవన్ కళ్యాణ్ ప్రజాదరణ చూసి ఓర్వ లేకనే వారి అవినీతి, వైఫల్యాలను ప్రశ్నిస్తున్నందున పవన్ కళ్యాణ్ పై కక్ష కట్టి దాడి చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని, పవన్ కళ్యాణ్‌కి ఏ క్షణంలో ఏం జరుగుందోనని జన సైనికులు ఆందోళన చెందుతున్నారని పవన్ కళ్యాణ్ పై ఈగ వాలిన ముఖ్యమంత్రి జగన్ దే బాధ్యత అని తెలిపారు. అలాగే తమ నాయకుడు పవన్ కళ్యాణ్ ప్రాణం కోట్లాది అట్టడుగు, పేద, బహుజన వర్గాలకి ఎంతో ముఖ్యం అని కావున కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పవన్ కళ్యాణ్‌కి జెడ్ ప్లెస్ కేటగిరి భద్రత కల్పించాలనొ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ముఖ్య నాయకులు వంగ మధు, ఓర్సు రాజేందర్, చాగంటి క్రాంతి, గంగుల రంజిత్, రాపోలు సురేష్, అందె రంజిత్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పెద్దిని అభినందించిన కేటిఆర్

నర్సంపేట, నవంబర్ 7, ప్రభాతవార్త



మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా కిష్టాపురం, చల్లెడు ఎంపిటిసిల ఇంఛార్జ్‌గా వ్యవహరించి టీఆర్ఎస్ కు భారీ మెజారిటి సాధించి, పార్టీ విజయానికి కృషి చేసిన గౌరవ నర స ంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని మరియు అతనితో కలిసి పనిచేసిన నాయకులు, కార్యకర్తలను మంత్రి అండ్ టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.ఆర్ అభినందించారు. సోమవారం హైదరాబాద్ లో మంత్రి కే.టీ.ఆర్ ని కలిసి ఎమ్మెల్యే పెద్ది సెదర్శన్ రెడ్డి శుభాకా ంక్షలు తెలిపారు. శభాష్ ఎమ్మెల్యే సాబ్ బాగా పనిచేసారంటూ మంత్రి ఎమ్మెల్యేకు కితాబిచ్చారు. ఎన్నికలలో కిష్టాపురం ఎంపిటిసితో పాటు ప్రత్యేకంగా పనిచేసిన చల్లేడు ఎ ంపిటిసి ప్రాంతంలో కూడా భారీ మెజారిటీ తీసుకొచ్చిన టీమ్ అందరికీ గౌరవ మంత్రి కేటీఆర్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎంపీ మాలోతు కవిత, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామగ్రామాన ఎంసిపిఐయు పార్టీని భలోపేతం చేయాలి

దుగ్గొండి, నవంబర్ 7, ప్రభాతవార్త

గ్రామ గ్రామాన ఎంసిపిఐయు పార్టీని భలోపేతం చేసేవిధంగా నిరంతరం కార్యకర్తలు సైనికుడిలా పాటుపడాలని డివిజన్ కార్యదర్శి మహ్మద్ రాజాసాహెబ్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం బిహార్ రాష్ట్రంలో ఈ నెల 12 నుండి 15 వరకు ఎంసిపిఐయు ఐదవ జాతీయ మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంసిపిఐయు పార్టీకి పూర్వ వైభవం వచ్చే విధంగా కార్యకర్తలు అహర్నిషలు కృషి చేయాలన్నారు. గ్రామాల నుండి కార్యకర్తలు, అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. ఈ జాతీయ మహాసభకు 14 రాష్ట్రాల నుండి ఎంసిపిఐయు ప్రతినిధులు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగెల్లి కొమురయ్య, కుసుంబ బాబురావు, ఎల్లబోయిన రాజు, నాగెల్లి భాస్కర్, కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మిన షాపుల లైసెన్స్‌లు రద్దు చేయాలి

నర్సంపేట, నవంబర్ 7, ప్రభాతవార్త



నకిలీ విత్తనాలను అమ్మిన సరస్వతి, సాయి కృష్ణ సీడ్స్ లైసెన్స్‌లను రద్దు చేయాలని తెలంగాణ రైతు కూలీ సంఘం డిమాండ్ చేశారు. నర్స ంపేట పట్టణంలోని సరస్వతి, సాయి కృష్ణ సీడ్స్ షాపులో మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలానికి చెందిన సుమారు 200 మంది రైతులు హిరన్ 1262, మంగళ మై 1061, వరి విత్తనాలనుకొనుగోలు చేసి ఈ వర్షాకాలం సీజన్‌లో నారు పోసి నాటు వేసుకోవడం జరిగింది. ఈ పంట ఏపుగా పెరిగినది కానీ ఈ సమయంలో పొట్ట దశకు వచ్చి వరి గొలుసులు విడల్సిన సమయం వచ్చినప్పటికీ ఎలాంటి పొట్ట దశ లేకుండా వరి గొలుసు విడవకు ండా పంట నిలిచిపోయింది. దీనితో రైతులు గత వారం రోజులుగా నర్స ంపేట పట్టణంలోని సరస్వతి, సాయి కృష్ణ సీడ్స్ షాపుల వద్దకు వచ్చి మీరు ఇచ్చిన విత్తనాల వలన మేమి పూర్తిగా పంట నష్టపోవడం జరిగింది. మా పంటకు ఇప్పటికీ మేము ఎకరాకు 25 వేల నుండి 35 వేల వరకు పెట్టుబడి పెట్టడం జరిగింది. ఈ విత్తనాల వలన మాకు ఒక రూపాయి కూడా వచ్చే పరిస్థితి లేదు. కావున మాకు ఎకరాకు 50 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని పలు దఫాలుగా ఆందోళనలు చేసినను సీడ్స్ షాపు యజమానులు కానీ, సీడ్స్ కంపెనీ వారు గానీ ఎవరు కూడా స్పందించడం లేదు. కావున తమరు వెంటనే స్పందించి నకిలీ వరి విత్తనాల వలన నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని, నకిలీ విత్తనాలను అమ్మిన సరస్వతి సాయి కృష్ణసీడ్స్ షాపులను సీజ్ చేయాలని, నకిలీ విత్తన కంపెనీ యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ ఏడిఏ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఈర్లపైడి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మాట్లాడటం జరిగింది. ఈ కర్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం నర్స ంపేట డివిజన్ అధ్యక్షులు భూమా అశోక్, కార్యదర్శి కామ్రేడ్ ఈరెల్లి రామచందర్, నాయకులు శివరాత్రి కుమార్, సుక్క వీరన్న

## అగ్రవర్ణాల నిరుపేదల రిజర్వేషన్ అంబేద్కర్ చలవే

నల్లబెల్లి, నవంబర్ 7, ప్రభాతవార్త





నేడు అత్యున్నత న్యాయస్థానం అగ్రవర్ణాల్లోని నిరుపేదలకు రిజర్వేషన్ కల్పన కొనసాగించాలని ఆదేశించడం ప్రపంచ మేదావి భారత రాజ్యాంగ నిర్మాత, మహానుభావుడు డాక్టర్ బీఆర్. అంబేద్కర్ చలువే అని ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు గందె శ్రీనివాస్‌గుప్తా, పేర్కొన్నారు. సోమవారం భారత అత్యున్నత న్యాయస్థానం (సుప్రింకోర్టు) అగ్రవర్ణాల్లో నిరుపేదలకు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కల్పన సభమే అని నాడు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన విషయాన్ని గుర్తు చేస్తూ పది శాతం రిజర్వేషన్ కల్పించాలని పాలకులకు ఆదేశాలు ఇవ్వడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం మండల అద్యక్షుడు పురం భద్రీనాద్‌గుప్తా అధ్యక్షతన బస్టాండ్ సెంటర్‌లోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్ర హానికి పూలమాల వేసి ఘన నివాళ ర్పి ంచారు. ఈ సం దర్భంగా శ్రీని వాస్ గుప్తా మా ట్లా డ ు తూ రా రాజ్యాంగం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన తరు ణంలోనే అగ్రవర్ణాల్లో నిరుపేదలకు రిజర్వేషన్లు కల్పించాలని పొందుపరిచినప్పటికి పాలకులు దానిని వారు రాజకీయ ప్రయోజనాల కోసం పక్కనపెట్టడం బాదాకరమన్నారు. ఏదేమైనప్పటికి అగ్రవర్ణాల నిరుపేదలకు రిజర్వేషన్ కల్పన గొప్ప పరిణామమని ఇది స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన తర్వాత అమలు పరుచాలని సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం అంబేద్కర్ చలవే అని ఆయన కొనియాడారు. ఈ రిజర్వేషన్ కోసం కృషి చేసిన నాయకులకు ఆయన పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ మండల అధ్యక్షులు గంగిశెట్టి నాగభూషణ్, ఆర్యవైశ్యసంఘం కోశాధికారి శివనాత్రి శ్రీనివాస్, పట్టణ సంఘం అధ్యక్షుడు గంగిశెట్టి శ్రీనివాస్, సభ్యులు మురికి మనోహర్, నీల వెంకటేశ్వర్లు, రవీందర్, సతీష్, పూర్ణచందర్, వెంకటేష్, సంతోష్, రాజశేఖర్, ప్రయాణికులకు పండ్ల పంపిణి కార్యక్రమం చేపట్టారు.

## దళిత వాడలో నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలు

నల్లబెల్లి, నవంబర్ 7, ప్రభాతవార్త



ప్రభుత్వం దళిత కాలనీలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంతో పాటు సౌకర్యాలు కల్పించాలని పెద్ద పీట వేస్తే కొంత మంది పాలకులు ఆ లక్ష్యాన్ని తుంగలో తొక్కుతున్నారని దళిత సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్న సంఘటన మండలంలోని గుండ్లపహాడ్ గ్రామంలో చోటుచేసుకుంది. స్థానిక దళితవాడల కుటుంబాల వ్యక్తులు మాట్లాడుతూ గుండ్లపహాడ్ గ్రామంలో దళితవాడకు గత నాలుగు రోజులుగా నల్లా నీళ్ల రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఈ సమస్యపై గ్రామ సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో దళిత కాలనికి వాటర్ ట్యాంక్ ద్వారా నీటిని పంపిస్తామని చెబుతున్న సర్పంచ్ పట్టించుకోవడం లేదని వారు వాపోయారు. దళిత కాలనికి సమీపంలో ఉన్న బోరింగ్ నీరే వారికి ఆధారం కావడంతో ఆ నీటి కోసం దళిత మహిళలు బారులు తీరారని గ్రామస్తులు పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబందిత పంచాయతీ అధికారులు సర్పంచ్, ఈ సమస్యపై దృష్టి పెట్టి వెంటనే దళిత కాలనీకి నల్లా నీటిని అందించాలని వారు డిమాండ్ చేశారు.

## నూతన గురుకులాల్లో పోస్టులను భర్తీ చేయాలి

నర్సంపేట, నవంబర్ 7, ప్రభాతవార్త



నూతన ంగా జిల్లాకు ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల (ఎమ్‌జెపి) లో నూతన భవనాలు, టీచింగ్ మరియు నాన్ టీచింగ్ ఏర్పాటు చేయాలని వరంగల్ జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీవత్స లా ద్వారా తెలంగాణ రాష్ట్ర జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల కార్యదర్శి శ్రీ మల్లయ్య బట్టుకి స్వేరోస్ ఇంటర్నేషనల్, ఎబిఎస్ఎఫ్ సంఘా ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం శనగరపు రాజేంద్రప్రసాద్, బొట్ల నరేష్‌లు మాట్లాడతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల బీసీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమై లక్ష్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో జిల్లాకు ఒకటి చొప్పున నూతన బీసీ గురుకులాలు ఏర్పాటు చేస్తే అందులో టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సొంత భవనాలు లేకపోవడం వలన విద్యార్థులు ఇరుకుభవన్లో ఉంటూ విద్యను అభ్యసించే పరిస్థితి నెలకొందని అన్నారు. అదేవిధంగా నూతనంగా ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలకు సపరేట్ నూతన భవనాలు నిర్మించాలని అర్హులైన బీసీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శనగరపు శాజన్, మంద మనోజ్, దొగ్గెల వినయ్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చల్వాయి పాఠశాలకు గ్రంథాలయ పుస్తకాలు అందజేత

### తెలంగాణ సంఘం న్యూయార్క్ దాతృత్వం

**ములుగు, నవంబర్ 7, ప్రభాతవార్త :** గోవిందరావుపేట మండలంలోని చల్వాయి జడ్పీహెచ్ఎస్ పాఠశాల కు ఆల్బని తెలంగాణ సంఘం న్యూయార్క్ (అమెరికా) వారు సుమారు రూ. 50 వేల విలువ చేసే గ్రంథాలయం పుస్తకాలు, ప్రయోగశాల పరికరాలను సంస్థ ప్రతినిధి దేసు సతీష్ కుమార్ ప్రధానోపాధ్యాయులు కుంజ రాజేశ్వర్ రావుకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ బోధనాభ్యసన ప్రక్రియలో ఉపకరణాల పాత్ర ఎంతో గొప్పదని విన్నదానికన్నా చూస్తూ నేర్చుకున్నది ఎక్కువ కాలం మరిచిపోకుండా ఉంటుందని తెలిపారు. గ్రంథాలయ పుస్తకాలు, నమూనాలు, వివిధ ప్రాజెక్టుల చార్టులు అందజేసినందుకు సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉప్పుతల ప్రసాద్, మొలుగూరి రమేష్, దామరాజు సమ్మయ్య, చల్లగురుగుల మల్లయ్య, అండె రమాదేవి, బూతుక్కూరి శ్యాం సుందర్ రెడ్డి, శ్రీరాముల శ్రీనివాస్ రావు, భూక్య సరిత, సుతారి మురళీధర్, ముడుంబై వెంకటరమణ మూర్తి, పూసం శ్రీదేవి, రాయబారపు దీప్తి, కొత్త వెంకటేశ్ విద్యార్థినీ విదా ్యర్థులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ ఆదేశంతో విద్యార్థులకు టిడి వ్యాక్సిన్

### 10,16 సంవత్సరాల పిల్లలకు వ్యాక్సిన్ వేయించాలి

### డిఎంఅండ్‌హెచ్‌ఓ డా. అల్లెం అప్పయ్య

**ములుగు, నవంబర్ 7, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అప్పయ్య ఆధ్వర్యంలో స్కూల్ బేస్డ్ క్యాంపెయిన్ వ్యాక్సినేషన్ ప్రోగ్రాం జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని పాఠశాలల్లో పది సంవత్సరాలు, 16 సంవత్సరాల వయస్సు కలిగిన విద్యార్థులకు టెటానస్ డిఫ్తీరియా వ్యాక్సినేషన్ జరిగింది. దీని ద్వారా పిల్లలలో ధనుర్వాతము, డిఫ్తీరియా వ్యాధులు రాకుండా ఉంటుందని డీఎంఅండ్‌హెచ్‌ఓ తెలిపారు. 10 సంవత్సరాలు, 16 సంవత్సరాల వయస్సు కలిగిన పిల్లలకు వంద శాతం ఈ వ్యాక్సిన్ ఇప్పించాలని అన్నారు. 438 పాఠశాలలకు కాను అర్హత కలిగిన పిల్లలు జిల్లాలో 12,468 మంది ఉన్నారని తెలిపారు. ములుగులో డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌ఓ డా విపిన్ స్థానిక మదర్స పాఠశాలలో టీడీ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. వెంకటాపూర్ పాఠశాలలో పీహెచ్‌సి వైద్యులు డా. శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఎంహెచ్ఎన్ శోభ, ఏఎన్ఎంలు స్వప్న, రాజ్యలక్ష్మి విద్యా ర్థులకు వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పెం డ్యాల సలేంద్రం, ఉపాధ్యాయులు ఓదెల వేణుగోపాల్, నూనె ప్రవీణ, అడ ిచర్ల రాజయ్య, పోలు లావణ్య, కొంపల్లి జమున, ఆశావర్కర్లు పాల్గొన్నారు.



## రామకిష్టాపూర్‌లో తనఖా భూమి వేలం

**వెంకటాపూర్, నవంబర్ 7, ప్రభాతవార్త :** వెంకటాపూర్ మండలంలోని రామకిష్టాపూర్ గ్రామంలో ఎద్దు రాజ్ కుమార్ కు చెందిన భూమిలో వరంగల్ జిల్లా సహ కార కేంద్ర బ్యాంక్ అధికారులు సోమవారం ఎర్ర జెండాలు పాతారు. బ్యాంక సేల్ ఆఫీసర్ శ్రావణ రెడ్డి వెల్లడించిన వివరాల ప్రకారం రామకిష్టాపూర్ గ్రామానికి చెందిప ఎద్దు రాజ్ కుమార్ తనకున్న 2.39 ఎకరాల భూమిని బ్యాంక్‌లో తనఖీ పెట్టి రూ. 5 లక్షలు లు రుణం తీసుకోవడం జరిగింది. రుణం చెల్లించాలని ఎని ్నసార్లు నోటీసులు పంపినా రుణం చెల్లించలేదని దీనితో రైతు భూమిని వేలం వేయుటకు ఎర్ర జెండాలు పాతడం జరిగిందని తెలిపారు. డిసెంబర్ 6న లక్ష్మీదేవిపేట పీఏసీఎస్ కార్యాలయంలో భూమిని బహిరంగ వేలం వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు నోడల్ అధికారి హరిత, ములుగు బ్రాంచ్ మేనేజర్ జయప్రకాశ్, ఫీల్డ్ ఆఫీసర్ నాగరాజు, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## 9న దివ్యాంగుల ప్రత్యేక శిబిరం

### డీఈఓ జి.పాణిని

**ములుగు, నవంబర్ 7, ప్రభాతవార్త :** ఆర్టిఫిషియల్, లింబ్స్ మ్యానిఫా ్యక్చరింగ్ కారో ్పరేషన్ ఆఫ్ ఇండియా (ఆలిమ్‌కో) ఆధ్వర్యంలో ఈ నెల 9న ములుగు జిల్లా కేంద్రంలోని భవిత కేంద్రంలో 18 సంవత్సరాల వయస్సులోపు పాఠశాలలో చదువుతున్న దివ్యాంగ విద్యార్థుల కోసం ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేయనున్నామని జిల్లా విద్యాశాఖాధికారి జి.పాణిని తెలిపారు. ఈ శిభిరంలో వైద్యులు దివ్యాంగులను పరీక్షించి అవసరమైన వారికి ఉచితంగా ఉపకరణాలను అందజేస్తామని వివరించారు. శిబిరానికి హాజరయ్యే దివ్యాంగులు ఆధార్ కార్డు, ఆదాయ ధృవీకరణ పత్రం లేదా తెల్ల రేషన్ కార్డు, సదరం సర్టిఫికెట్ 40 శాతం లేదా అంత కన్నా ఎక్కువగా ఉండాలని తెలిపారు. జిల్లా విద్యాశాఖ కో ఆర్డినేటర్ గుల్లపల్లి సాంబయ్య మాట్లాడుతూ మాట్లాడుతూ సదరం సర్టిఫికేట్ లేని వారు ప్రభుత్వ వైద్యుని దగ్గర సర్టిఫికేట్ పొంది దానిపైన మండల విద్యాధికారి లేదా ప్రధానోపాధ్యాయుల ద్వారా ధృవీకరించి తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు. వివరాలకు ఆయా మండలాల ఐఈఆర్పీ లను లేదా 9490340432 ఫోన్‌లో సంప్రదించాలని కోరారు.

## వెంకటాపూర్ పాఠశాలలో టీడీ వ్యాక్సిన్

**వెంకటాపూర్, నవంబర్ 7, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ఎంపీపీఎస్, జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు సోమవారం టీడీ వ్యాక్సిన్ వేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డా. శ్రీకాంత్ ఆధర్యంలో ఎంహెచ్ఎన్ శోభ పర్యవేక్షణలో ఏఎన్ఎంలు స్వప్న, రాజ్యల క్ష్మిలు విద్యార్థులకు వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావు, పెండ్యాల సలేంద్రం, ఉపాధ్యాయులు ఓదెల వేణుగోపాల్, నూనె ప్రవీణ, అడిచర్ల రాజయ్య, పోలు లావణ్య, కొంపల్లి జమున, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## అపరిచిత వ్యక్తుల ఆచూకి తెలపాలి

### సీ.ఐ రంజిత్ కుమార్

**ములుగు, నవంబర్ 7, ప్రభాతవార్త :** అపరిచిత వ్యక్తులు గూడాలకు వస్తే వారి ఆచూకి పోలీసులకు తెలియజేయాలని ములుగు సి.ఐ రంజిత్ కుమార్ అన్నారు. ఎస్సై లక్ష్మీరెడ్డి ఆధ్వర్యంలో జగ్గన్నగూడెం లోని బోడరామన్న గడ్డ గ్రామంలో గుత్తి కోయల గుంపును సోమవారం సందర్శించారు. ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేసి గుత్తికోయలతో మాట్లాడారు. అసాంఘిక వ ్యక్తులకు సహకరించవద్దని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లక్ష్మీరెడ్డితో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




## పాఖాలయేటిపై హైలెవల్ వంతెన నిర్మాణం చేపట్టాలని కోవ్వోతులతో ప్రదర్శన

**గార్ల, నవంబర్7 ప్రభాతవార్త:** రాంపురం పరిధి పాఖాలయేటి చెక్‌డ్యాంపై హైలెవల్ వంతెన నిర్మాణం చేపట్టాలని కోరుతు సోమవారం సాయంత్రం బ్రిడ్జినిర్మాణ సాధన కమిటి ఆద్వర్యంలో రాంపురం గ్రామంలో కోవ్వోత్తులు వెలిగించి ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా కమిటి సభ్యులు మాట్లాడుతు యేండ్లు గడుస్తున్నా ప్రభుత్వ హామీలు నీటిమూటలుగానే మిగులుతున్నాయని ఆవేధన వ్యక్తం చేశారు. గ్రామంలోని బొడ్రాయి తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి కోవ్వోతులు వెలిగించి అచటి నుండి గ్రామంలోని పురవీధుల గుండా ప్రదర్శన చేపట్టి ఆంజనేయస్వామి ఆలయం వరకు ర్యాలీగా చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఇల్లందు శాసనసభ్యురాలు, స్థానిక ప్రజాప్రతినిధుల మనసు కరిగి బ్రిడ్జినిర్మాణం పనులు ప్రారంభించి నిర్మాణం జరిగేలా పూర్తి సహకారం అందించేలా చూడాలని భగవంతుడిని కోరుకున్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో బ్రిడ్జి సాధన నిర్మాణ కమిటి, అధిక సంఖ్యలో మహిళలు, తదితరులున్నారు.



## డిటి వ్యాక్సినేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**గార్ల, నవంబర్7 ప్రభాతవార్త:** ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రప్రభుత్వం బాలబాలికల ఆరోగ్య రక్షణలో భాగంగా ప్రభుత్వం ఆరోగ్య కేంద్రాల ద్వారా అందించే డిటి (టెటానస్ డిప్తిరియా) వ్యాక్సినేషన్‌ను పిల్లలు ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మేజర్ పంచాయితీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆద్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వ్యాక్సినేషన్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని వైద్యులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్, వైద్యులు మాట్లాడుతు పిల్లలలో వచ్చే ధనుర్వాతం, కోరింతదగ్గు వ్యాధుల నివారణకు డిటి వ్యాక్సినేషన్ ప్రారంభించడం జరిగిందన్నారు. ఈనెల19వ తేది వరకు 10, 16 సంవత్సరాల వయస్సున్న పిల్లలకు ఇవ్వడం జరుగుతుందని తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలలు, ఆశ్రమపాఠశాలలో వ్యాక్సినేషన్ కార్యక్రమం చేపట్టినట్లు వైద్యులు తెలిపారు. ఈకార్యక్రమంలో వైద్యులు డాక్టర్ శ్రీలక్ష్మి, పాఠశాల ప్రధానోపాద్యాయులు శీలంశెట్టి వెంకటేశ్వర్లు, ఉపాద్యాయులు రమేష్, హెల్త్‌సూపర్‌వైజర్ ఇస్మాయిల్‌బేగ్, ఏఎన్ఎంలు సునిత, స్వప్న, తార, పద్మ, పార్వతి, జయ, ఫార్మసిస్ట్ సుందర్, ఆశాలు, తదితరులున్నారు.



# నిర్మించారు... వదిలేసారు

## నిరుపయోగంగా యోగా షెడ్డు

## పనులు చేయరు..అప్పగించరు

**గూడూరు, నవంబర్ 7, ప్రభాతవార్త**

ఆరోగ్యమే మహా భాగ్యం అనే నినాదంతో ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ క్షేత్ర స్థాయిలో చోటు చేసుకుంటున్న నిర్లక్ష్యపు పనుల వల్ల నీరుగారిపోతోంది. ఎంచుకున్న లక్ష్యం చేరుకోలేని పరిస్థితి చోటు చేసుకుంటున్నది. అంతాచేసి కొద్ది చోట పట్టనట్టు వ్యవహరించే వారి తీరు ప్రభుత్వం పట్ల విమర్శలకు దారితీస్తున్నది. ప్రభుత్వ నిధులు వెచ్చించి చేపట్టిన నిర్మాణపు పనులను ఆగకుండా పూర్తి చేయించడంలో కనబడుతున్న సంబంధిత అధికారుల ఉదాసీనత పనుల జాప్యానికి మరింత తోడవుతుందని చెప్పవచ్చు. ఆయుష్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హోమియో, యునాని, ఆయుర్వేద డిస్పెన్సరీలకు అనుబంధంగా ఆరోగ్య స్వస్థత కేంద్రాల పేరుతో యోగా షెడ్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఆ డిస్పెన్సరీల పరిధిలోని ప్రజలకు యోగా శిక్షణ ఇచ్చే లక్ష్యంతో ఈ ప్రక్రియ చేపట్టింది. ఇందులో భాగంగా గూడూరు మండలానికి కూడా యోగా షెడ్డు మంజూరైంది. సిహెచ్‌సి ప్రాంగణంలో నిర్వహిస్తున్న హోమియో డిస్పెన్సరీ పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో ఈ షెడ్డును నిరి ్మంచేందుకు ఆయుష్‌శాఖ నుండి రూ.6 లక్షలు కేటాయించారు. సదరు షెడ్డు నిర్మాణం పూర్తి చేసిన కాంట్రాక్టర్ చివరి దశలో పూర్తి చేయాల్సి న పనులను పూర్తి చేయకుండా వదిలేయడంతో ఆరు మాసాలుగా షెడ్డు వృధాగా పడి ఉంటున్నది. అటు పనులు పూర్తి కాక, ఇటు షెడ్డు ఉపయోగంలోకి రాక అలంకారప్రాయంగా మిగిలిపోతున్నది. విద్యుత్ పనులతో పాటు కొన్ని కొన్ని చిన్నచిన్న పనులు మినహా దాదాపు షెడ్డు నిర్మాణం పూర్తి చేసి ఉంది. షెడ్డును డిస్పెన్సరీకి అప్పగిస్తే సత్వరమే ఒక ఇన్‌స్ట్రక్టర్‌ను ఏర్పాటు చేసి యోగా శిక్షణ కూడా ప్రారంభించే అవకాశం ఉంది. అయితే చివరి దశలో ఉన్న పనులు పూర్తి చేయకుండానే షెడ్డును అప్పగించడానికి కాంట్రాక్టర్ ప్రయత్నించిన క్రమంలో డిస్పెన్సరీ వైద్యాధికారులు దానిని స్వాధీనం చేసుకోవడానికి నిరాకరించినట్లు తెలిసింది. షెడ్డును పూర్తిస్థాయిలో నిర్మించి అప్పగించడంలో చోటు చేసుకుంటున్న జాప్యం, అందుకు కారణమైన సంబంధిత అధికారుల నిర్లక్ష్యం తొలిగిపోతే తప్ప ఇక్కడ యోగా శిక్షణ పొందే యోగం ప్రజలకు కలిగేటట్టులేదు. అయితే అన్ని పనులు పూర్తి చేసి షెడ్డు తమకు అప్పగిస్తేనే దానిని తమ పరిధిలోకి తీసుకొని ఉపయోగంలోకి తెస్తామని వైద్యాధికారిణి రజిత తెలిపారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా షెడ్డు పూర్తి నిర్మాణంపై దృష్టి సారించి షెడ్డును అప్పగించే ప్రయత్నం చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.




# ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసిన గుర్రాల రంజిత్

## ఎమ్మెల్సీ పల్లా ఆధ్వర్యంలో సీఎంని కలిసిన రంజిత్

**ధర్మసాగర్, నవంబర్ 7, ప్రభాతవార్త**





టీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ధర్మసాగర్ మండల ఇంచార్జ్ గుర్రాల రంజిత్ సోమవారం హైదరాబాద్ ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్‌ని ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కలిశారు. గుర్రాల రంజిత్ మునుగోడులో పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నెల రోజుల పాటు టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపుకొసం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేగా గెలిచిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డితో కలిసి ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ చైర్మన్ కుర్చీ ఎవరినీ వరించునో..?

## చైర్మన్ గిరి కోసం పోటాపోటీ..

## చైర్మన్ గిరి కోసం పడారాని పాట్లు

## సస్పెండ్ అయిన విషయాన్ని గోప్యంగా ఉంచడంపై మతలబు..?

## కోర్టు స్టే ఆర్డర్ కోసం నిత్య ప్రదక్షిణలు...!

## జోరు ప్రచారంలో తాడిచర్ల సొసైటీ చైర్మన్ గిరి..

**మల్హర్‌రావు, నవంబర్ 7, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన తాడిచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకరా సంఘం చైర్మన్ పలు అవినీతి ఆరోపణల నేపథ్యంలో అక్టోబర్ 31న సస్పెండ్ అయినట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. సస్పెండ్ అయిన విషయాన్ని అధికారులు, పాలకవర్గం గోప్యంగా ఉంచడంతో చైర్మన్ గిరి ఎవరిని వరిస్తుందోనని సొసైటీలో సభ్యత్వం ఉన్న రైతులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. గత నాలుగైదు రోజులుగా వరుసగా పిఏసిఎస్ కార్యాలయంకు వెళ్లి దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలపై చైర్మన్‌ను అడిగేందుకు వెళ్లగా చైర్మన్ కురీన, ఖాళీగా ఉండడంతో ఎవరినీ అడుగాలో తెలియడం లేదని రైతులు వాపోతున్నారు. చైర్మన్ సస్పెండ్ అయిన విషయాన్ని గోప్యంగా ఉంచడంతో వైస్ చైర్మన్ గిరి కోసం ప్రయత్నాలు చేస్తుండగా సస్పెండ్ అయిన చైర్మన్ మాత్రం కోర్టు స్టే ఆర్డర్ కోసం ప్రదక్షిణలు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. అలాగే ప్రత్యేకాధికారి పాలన వస్తే అవిశ్వాసం తీర్మాణం పెట్టి చైర్మన్ గిరి పదవి కుర్చీ లాక్కునేందుకు ప్రతిపక్ష డైరెక్టర్‌లు పడరాని పాట్లు పడుతున్నట్లు తెలుసుస్తోంది.





# బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**పర్వతగిరి, నవంబర్ 7, ప్రభాతవార్త**

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇండియా, మారీ సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన ప్రజ్వల్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ పర్వతగిరి పీయూ మేనేజర్ టీ.శ్రీధర్ మాట్లాడుతూ పర్వతగిరి మండలంలోని గోపనపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ సెకండరి పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు సోమవారం రోజున బాల కార్మికుల వ్యవస్థపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మన గ్రామంలో బాలకార్మికులు ఎవరైనా ఉన్నట్లయితే 1098 చైల్డ్‌లైన్ హెల్ప్‌లైన్‌కి సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, కార్యకర్తలు, వెంకన్న, శ్రీనివాస్, మౌనిక, కోమల తదితరులు



పాల్గొన్నారు.

# సెంట్రల్ ఫిల్మ్ సెన్సార్ బోర్డు మెంబర్‌గా నాగేశ్వర్

## పనికి పట్టం కట్టిన బిజెపి

## నిబద్ధతకు నిలువుటద్దం నాగేశ్వర్

## నాగేశ్వర్‌ను సన్మానించిన బండి సంజయ్



**వెంకటాపూర్, నవంబర్ 7, ప్రభాతవార్త :**

ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో ఉన్న ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన ఆకుల నాగేశ్వర్‌కు అరుదైన గుర్తింపు లభించింది. ఆయనను సెంట్రల్ ఫిల్మ్ సెన్సార్ బోర్డు మెంబర్‌గా నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ నాగేశ్వర్ రావును ఎంతో ఆప్యాయతతో పిలిచి శాలువా కప్పి సత్కరించారు. ఎమ్మెస్సీ ఫిజిక్స్, బిఈడి చదివిన నాగేశ్వర్ ప్రవైటు లెక్చరర్‌గా, చేతన కళావేదిక ఫౌండర్ చైర్మన్, జాతీయభావ గేయ రచయిత, కవి, గాయకుడిగా ప్రజలకు తెలుసు.

ఆదివాసీల జీవన విధానం, మేడారం జాతరపై ప్రత్యేక పరిశోధన చేశారు. గతంలో ఎబీవీపీ ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్‌గా, రాష్ట్ర ప్రేరణ ప్రముఖ్‌గా పనిచేశారు. ఆయన కు ఇప్పటి వరకు గేయరత్న, గ్లోబల్ చేంజ్ మేకర్ అవార్డులు ఇచ్చి సన్మానించారు. మొదటి నుండి ఎంతో సౌమ్యుడు, నిబద్ధతతో పనిచేసే నాగేశ్వర్ రావు సేవలను గుర్తించి ఆయనను సెంట్రల్ ఫిల్మ్ సెన్సార్ బోర్డు మెంబర్‌గా నిమామకం చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వర్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకం ఉంచి కేంద్ర ప్రభుత్వం నియమించడం పట్ల ఎంతో సంతోషంగా ఉందన్నారు. తన నియామకానికి సహకరించిన బిజెపి రా ష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కి కృతజ్ఞతలు తెలిపారు. కాగా భారతీయ మజ్దూర్ సంఘ్ జిల్లా కన్వీనర్ ఆకుల రామక్రిష్ణ హర్శం వ్యక్తం చేశారు.

# ఎల్కతుర్తిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**ఎల్కతుర్తి, నవంబర్ 7, ప్రభాతవార్త**

మండలంలోని దామెర చింతలపల్లి, కోతుల నడుమ తదితర గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక సహకార బ్యాంక్, ఇంద్ర క్రాంతి పథకం (ఐకేపీ) సెంటర్ల ఆధ్వర్యంలో ప్రారంభించారు. మండల కేంద్రంలో స్థానిక గోదాంలో ఐకేపి కేంద్రాన్ని ప్రారంభించినట్లు వారు తెలిపారు ముఖ్య అతిథులుగా జడ్పీ చైర్మన్ డాక్టర్ మారెపల్లి సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. మండల కేంద్రంలో సహకార బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రారంభించినట్లు వారు తెలిపారు ముఖ్య అతిథులుగా జడ్పీ చైర్మన్ మారేపల్లి సుధీర్ కుమార్ హాజరై తెలంగాణ ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలే పార్టీకి దిక్సూచి అని రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి పక్షపాతి అన్నారు. వరి ధాన్యానికి ఏ గ్రేడ్ రూ. 2060 కాగా సాధారణ 2040 ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల స్వప్న వైస్ ఎంపీపీ తంగేడ నగేష్ సింగిల్ విండో అధ్యక్షులు రవీందర్ గౌడ్ శేషగిరి సర్పంచ్ కొమ్మిడి నిరంజన్ రెడ్డి ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు మార్కెట్‌కమిటీ మెంబర్ మహేందర్ మండల అధ్యక్షులు సమ్మయ్య గౌడ్, గొల్లే మహేందర్ ఎంపీడీఓ సునీత, ఏపీఎం రవీందర్, ఐకేపీ కో ఆర్డినేటర్ అంబాల రవీందర్ ఐకేపీ కోఆర్డినేటర్ అంబాల రవీందర్ కుర్ర సాంబమూర్తి వెంకటేష్ యాదవ్, డైరెక్టర్ పోచయ్య అల్లకొండ రాజు, తిరుపతి సురేష్ తదితరులున్నారు.

# మునుగోడులో బీజేపీ ఓటమైనా గర్వకారణమే

..రాష్ట్రంలో ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రంగం ఏకమైనా నిలబడ్డాం

..మునుగోడు ఉప ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ గెలిచినా బిజేపీదే నైతిక విజయం

..వరంగల్ తూర్పు బిజేపీ ఇంచార్జి, హుజురాబాద్ ప్రభారీ కుసుమ సతీష్ కుమార్



వరంగల్ నవంబర్ 7(ప్రభాతవార్త):

మునుగోడు ఉప ఎన్నికలో గెలిచి బిఆర్.ఎస్ పార్టీ విజయం సాధించినా నైతికంగా బిజేపీ గెలిచిందని మునుగోడులో ఓడినా రాజగోపాల్ రెడ్డికి గర్వకారణమే నని వరంగల్ తూర్పు బిజేపీ ఇంచార్జి, హుజురాబాద్ ప్రభారీ కుసుమ సతీష్ బాబు అన్నారు. సోమవారం మునుగోడులో ఎన్నికలపై ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మునుగోడులో బి.ఆర్.ఎస్ గెలుపు సాధించేందుకు కమ్యూనిస్టులతో ఆపవిత్ర పొత్తు దోహదపడిందని నిమోజిక వర్గంలో సీపీఎం, సీపీఐ కి ఉన్న 15వేల ఓట్లు మరల్చడం వల్ల టిఆర్ఎస్ అభ్యర్థి 10,309ఓట్లు మెజారిటీతో గెలిచిందని అన్నారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి, పదహారు మంది మంత్రుల, పదిహేను మంది ఎమ్మెల్సీలు, పది మంది ఎంపీలు, ఎనభై నాలుగు మంది ఎమ్మెల్యేలు పోలీసులు ఇంటలీజెన్స్ అధికారులు, ఇతర చోటా మోటా నాయకులు, ఎమ్.ఐ.ఎమ్, సిపిఎం, సిపిఐ లు కలిస్తే ఒక్క బిజేపీఅభ్యర్థిని అష్ట కష్టాలు పడి ఓడించారని అన్నారు. గెలుపు ఓటములు సహజమని బిజేపి పార్టీ నేతలపై స్థానిక ప్రజా ప్రతినిధులపై రాళ్ల దాడిచేసిన తప్పుడు కేసులు బనాయించిన విరోచితంగా పోరాడిన బిజేపీ కార్యకర్తలకు శిరసాభివందనం తెలియ జేశారు. ఈ ఎన్నికల్లో బిజేపీని అడ్డుకునేందుకు సీఎం కేసిఆర్ అధికార బలాన్ని, అంగ బలాన్ని, డబ్బు ను, మధ్యాన్ని, ఉపయోగించారని ఏది ఏమె నప్పటికి మునుగోడులు బిజేపీ బలం పుంజు కుందనీ 86697వేల ఓట్లు సాధించిందని దాదాపు 38 శాతం ఓట్లు బ్యాంక్ సాధించు కుందని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిజేపీయే రాష్ట్రంలో ప్రత్యామ్నాయం అని తెలం గాణలో బిజేపీ అధికారంలోకి వస్తుందనీ బిజేపీ రెట్టింపు ఉత్సా హంతో పనిచేస్తామని గెలిస్తే పొంగిపోమని ఓడితే కృంగిపోమని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాషాయ దళం సిద్ధమన్నారు.

# సుందరయ్య భవన నిర్మాణ కార్మికుల అడ్డా ప్రారంభం

..రంగశాయిపేట కార్యదర్శి ఎం.సాగర్

మామునూర్ నవంబర్ 07 ప్రభాతవార్త:

ఖిలావరంగల్ మండలం ఆర్డీవో జంక్షన్ వద్ద భవననిర్మాన కార్మికులకోసం సిపిఎం రంగశాయిపేట కార్యదర్శి మాలోతు సాగర్ ఆధ్వర్యంలో సోమవారం సుందరయ్య భవన నిర్మాణ కార్మికుల అడ్డా ప్రారంబించారు. ఈ ప్రారంబోత్సవానికి రాష్ట్ర సిఐటియు కార్యదర్శి రాములు, వరంగల్ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి ముఖ్యఅతిదులుగా పాల్గోన్నారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ ఆర్డీవో జంక్షన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ సాయుద పోరాట యోదుడు పుచ్చల పెల్లి సుందరయ్య పేరుతో కార్మికులకోసం భవణ నిర్మానం చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి కార్మికుడు యే ఇబ్బంది వచ్చినా చేయూతను ఇవ్వడానికి సంఘం ఉండాలని, రాష్ట్రంలో సుమారు 25వేల కార్మికులు ఉన్నారని వారికి రోజువారి కూలీ దొరుకే పరిస్థితి లేదన్నారు. కరోన సమయంలో ఇతర రాష్ట్రాలు ఆదుకున్న మన రాష్ట్రాలు ఆదుకోలెదన్నారు. సిఐటియులో సభ్యత్వం తీసుకుని అనేక మందికి ఉపాది కల్పించాలని 52రకాల వృత్తుల కార్మికులను కలుపుకుని అధ్యక్షులను కార్యదర్శులను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. భవణ నిర్మాన కార్మిక సంఘం అధ్యక్షనిగా రాజారపు పెద్ద రాజు, కార్యదర్శి సంగారపు ప్రకాష్, వర్కింగ్ ప్రెసిడెంట్ గొల్లెన సంపత్, జనర్ సెక్రటరి పసునూరి రమేష్, కోశాదికారి కందకట్ల రఘుపతి, తదితర సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా కమిటీ సభ్యులు గణిపాక ఓదెలు, సాంబమూర్తి, మాలోతు త్ర్యూష, లక్క రమేష్, రత్నం, సోషల్ మీడియా కార్యదర్శి గజ్జ చందు, ప్రజాసంఘాల నాయకులు తదితర కార్మికులు పాల్గొన్నారు.




# మునుగోడులో టి.ఆర్.ఎస్. విజయం హర్ష నీయం

..బాణసంచాలు పేల్చి, స్వీట్లు పంచి సంబరాలు

..కే.సి.ఆర్ ను ప్రధానిగా చూడాలని ప్రజల ఆకాంక్ష

వరంగల్ నవంబర్ 7(ప్రభాతవార్త:

మునుగోడులో టి.ఆర్.ఎస్. విజయం పట్ల నవతెలంగాణ వికలాంగుల ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి అజీమ్ హర్షం వ్యక్తం చేసారు. సోమవారం ఉమ్మడి జిల్లా వికలాంగుల ఆధ్వర్యంలో బాణసంచాలు కాల్చి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కే.సి.ఆర్. చేసట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు మునుగోడులో పార్టీని గెలుపు బాటలు నిలిపాయని, దేశం అభివృద్ధి పథంలో నడవాలంటే ఇలాంటి పథకాలను దేశ వ్యాప్తంగాఅమలు చేయాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం బి ఆర్.ఎస్ పార్టీని అన్ని రాష్ట్రాల్లో మన రాష్ట్ర అభివృద్దిని ఇతర రాష్ట్రాలకు మోడల్గా చూపడం ద్వారా విజయం సాదించవచ్చని కెసిఆర్ ను దేశప్రదానిగా చూడడమే ప్రజల లక్ష్యమని అన్నారు. మునుగోడులో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పిన బిజెపి అభ్యర్థి కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎప్పుడు రాజకీయ సన్యాసం తీసుకుంటాడో ప్రజలకు తెలియ జేయాలని కోరారు. ఉప ఎన్నికల్లో సహకరించిన తోటి వికలాంగుల సోదరులకు ఈ సంధర్బంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శీల అంజయ్య, మంద ఎల్లయ్య, బి.సోమన్న, బిక్కు, శంకర్, స్వామి, మధు, పి.కుమారస్వామి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్‌ను సస్పెండ్ చేయాలని గ్రీవెన్స్‌లో పిర్యాదు

..లెక్క పత్రం లేని గ్రామ నిధులు దుర్వినుయోగం

..విచారణ జరిపి సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలి

..ఎంసిపిఐ(యు) జిల్లా కమిటి సబ్యులు బండారి చిరంజీవి

మామునూర్ నవంబర్ 07 ప్రభాతవార్త:

ఊరంతా ఏకమై ముందుండి సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామం బాగుపడుతదని నమ్మిన ప్రజలకు గెలిపంచినంక నిదులను దుర్వినియోగం చేస్తున్నాడని సోమవారం గ్రీవెన్స్‌లో అవినీతికి పాల్పడిన దామెర మండలం తక్కల్లపాడు గ్రామ సర్పంచ్ బింగి రాజేందరన పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పిర్యాదు చేశారు. ఈ సంధర్బంగా పిర్యాదు దారుడు బండారి చిరంజీవి మాట్లాడుతూ దామెర మండలం తక్కల్ల పాడు గ్రామ సర్పంచ్ అవినీతికి పాల్పడడం జరిగిందని చేయని పనులకు అదికంగా బిల్లులు తీసుకుని ప్రజాదనం దుర్వినియోగం చేశాడని అన్నారు. సర్పంచ్ రాజేందర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బండారి కోటి పటేల్, తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ వార్త



## రైతుల సొంత ఖర్చులతో రోడ్డు వేసుకున్నారు

నడికూడ,ప్రభాతవార్త:



నడికూడ మండలం కంఠాత్మకూర్ గ్రామ శివారు వ్యవసాయ భూముల వద్దకు రైతుల సొంత ఖర్చులతో రోడ్డు వేసుకున్నారు .రోడ్డు అద్వాన్నంగా ఉన్నందున పనులు చేసుకునేందుకు ఇబ్బందులు పడుతున్నామని రోడ్డు వేయాలని పాలకులను నాయకులను విన్నవించు కున్నప్పటికీ ఎవరూ పట్టించుకోకపోవడంతో రైతులు వారి సొంత ఖర్చులతో రోడ్డు వేసుకున్నట్టు తెలిపారు. రైతులు లింగమూర్తి నల్లా జనార్ధన్ రెడ్డి,బుచ్చిరెడ్డి అనే రైతులు మాట్లాడుతూ ఈ వైపు దాదాపు 200 ఎకరాల వ్యవసాయ భూములు ఉంటాయని గత కొన్ని సంవత్స రాల నుండి ఇబ్బందులు పడుతూ రైతులు పనులు చేసు కుంటున్నారని ఎవరూ మా భాదను పట్టించుకోకపోవడంతో రైతులంతా కలిసి 10 లక్షలతో రోడ్డు వేసుకున్నామన్నారు. రైతుల అవసరాలను గుర్తించాలని వారు వేడుకుంటున్నారు.

## జోరుగా జూడో యాత్రకు తరలిన కాంగ్రెస్ నేతలు

భీమదేవరపల్లి, నవంబర్ 7, ప్రభాతవార్త



మండల కాంగ్రెస్ నేతలు జోరుగా జూడో యాత్రకు తరళి వెళ్లారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి ఆదేశానుసారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊసకోయిల ప్రకాష్ ఆధ్వర్యంలో జిందాబాద్ జూడో యాత్ర కాంగ్రెస్‌పార్టీ జిందాబాద్ నినాదంతో కాంగ్రెస్ నేతలు నిజామాబాద్ జిల్లా మద్దనూర్‌కు రాహుల్ గాంధీ జూడో యాత్ర సంఘీభావంకు భారీగా తరళివెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బొజ్జపురి అశోక్ ముఖర్జీ ఎంపీటీసీ గోపిశర్మ కేతిరి లక్ష్మారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఒద్దుల సంపత్ మాజీ సర్పంచ్ మంగ రామచంద్రం, గుడికందుల శంకరయ్య చిట్టంపల్లి ఐలయ్య చిటుకూరి, రామచంద్రం డబ్బా శంకర్ తాళ్లపల్లి సదానందం మాట్ల మొగిలి, చీకట్ల రాజయ్య, ఎన్ఎస్ఈఐ మండల అధ్యక్షుడు నరేందర్ గౌడ్ తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఏర్పాటు

ఎల్కతుర్తి, నవంబర్ 7, ప్రభాతవార్త



మండల కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనతరం విలేకరుల సమావేశంలో రేనుకుంట్ల సాంబయ్య మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొని నిరుపేదలుగానే ఉన్నారని తెలంగాణను వ్యతిరేకించిన వారు ధనవంతులయ్యారన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి దళితులకు 3 ఎకరాల భూమి డబుల్ బెడ్ రూం దళిత బంధ్ కలగానే మిగిలిపోయాయన్నారు. ఉద్యమంలో పాల్గొన్న వారికి తక్షణమే పది లక్షల రూపాయలు ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తల ఎర్రయనయ ఎర్ర ప్రకాష్ ఒగ్గు కళాకారులు రాజమౌళి ఎస్సీ ఎస్టీ జిల్లా దళిత సంఘాల నాయకులు శనిగరం వెంకటేష్ ఆరేపల్లి రాములు ఆరేపల్లి హైమా తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

జనగామ వార్త



## వ్యవసాయ కూలీల సంక్షేమాన్ని పట్టించుకోని ప్రభుత్వాలు

*చెన్నారావుపేట, నవంబర్ 7, ప్రభాతవార్త*

రెక్కాడితే కాని డొక్కాడని రోజువారి వ్యవసాయ కూలీల సంక్షేమాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని వ్యవసాయ కార్మిక



సంఘం రాష్ట్ర నాయకుడు సిహెచ్ రంగయ్య అన్నారు. మండల కేంద్రం చెన్నారావుపేటలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రెండో మహాసభ నవిండ్ల స్వామి అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర నాయకుడు మాట్లాడుతూ పేద కూలీలకు జీవనాధారమైన ఉపాధిహామి పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర పన్నుతుందన్నారు. కనీస కూలీ లభించక ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వానికి పట్టింపు లేదన్నారు. జాతీయ ఉపాధిహామి పథకాలన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఇందుకోసం వ్యవసాయ కార్మిక సంఘం ఎల్లప్పుడు పేద ప్రజలకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య, గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి పరికి మధుకర్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు హన్మకొండ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల చట్టాల పట్ల కేంద్రం మొండి వైఖరి

*చెన్నారావుపేట, నవంబర్ 7, ప్రభాతవార్త*

కార్మికుల సంక్షేమానికి పాటుపడాల్సిన కేంద్రం ఆ చట్టాల అమలుపై మొండి వైఖరి అవలంభిస్తుందని భవన నిర్మాణ కార్మిక సంఘం మండల బాధ్యులు బండి ఉపేందర్ అన్నారు. కార్మిక చట్టాలను కాపాడుకోవడం మూడో మహాసభలు ఈ నెల 8న మహబూబాబాద్ జిల్లా పట్టణంలో నిర్వహిస్తున్నందున అందుకు సంబందించిన వాల్‌పోస్టర్లు మండల కేంద్రం చెన్నారావుపేటలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం నిర్మాల వెల్ఫేర్ చట్టాన్ని రద్దు చేసి ఇతర చట్టాలతో కలపడం అన్యాయమన్నారు. దీంతో కార్మికుల సంక్షేమం, ఆరోగ్యం, ఉపాధి, వంటి వాటికి అగాదం ఏర్పడుతుందన్నారు. సరైన చట్టాలు అమలు చేయక కేంద్రం అవలంభించే విధానాలను ఎండగట్టాలన్నారు. కాగా కార్మికులకు ప్రమాధబీమా 10లక్షలు, సాధారణ మరణానికి ఐదు లక్షలతో పాటు ఇతర సౌకర్యాలు కల్పించాలన్నారు. ఇందుకోసం మహాసభకు కార్మికులు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎండి. అమరోద్దిన్, కోశాధికారి ఎదురబోయిన వీరేంద్రనాద్, అల్లాడి నారాయణ, బండి శ్రీను, కుమారస్వామి, అశోక్, విజేందర్, తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో ఘనంగా కార్తీకపౌర్ణమి వేడుకలు

**-తెల్లవారు జామునుండియే భక్తులతో పోటెత్తిన శివాలయాలు**

**- హరహర మహాదేవ శంభోశంకర నామాస్మరణాలతో మారుమ్రోగిన రామలింగేశ్వరస్వామి ఆలయం**

*గార్ల, నవంబర్7 ప్రభాతవార్త:*

మండలంలో అన్నిఆలయాల్లో భక్తులు స్వామివారలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి కార్తీక పౌర్ణమి వేడుకలను ఆలయాల్లో భక్తిశ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. కార్తికమాసోత్సవాలలో భాగంగా కార్తీకపౌర్ణమి శివుడికి ప్రీతిప్రాప్తమైన రోజు సోమవారం కావడం మహిళలు, దంపతులు, యువత, పిల్లలు తెల్లవారుజామునే స్నానాలు ఆచరించి 4గంటల నుండియే శివాలయాలలో భక్తులు శివదర్శనం కోసం క్యూలు కట్టడంతో ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. మండల కేంద్రంలోని శ్రీభవాని సమేత రామలింగేశ్వరస్వామి ఆలయలంలో తెల్లవారు జామునుండియే అభిషేకాలకు భక్తులతో ఆలయం రద్దిగా మారింది. ద్వజస్థంభం వద్ద మహిళలు మట్టిదీపాంతలలో దీపాలు వెలిగించి ఇంటిల్లిపాది ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వెలుగొందాలని శివుడిని వేడకున్నారు. ఆలయ అర్చకులు నంగునూరి ప్రవీణ్‌కుమార్ శర్మ వేదమంత్రాల ఉచ్చరణ జరిపించగా మేజర్ పంచాయితీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ ఆలయావరణంలోని పుష్కర కోనేరులోని గంగాజలాన్ని తీసుకరాగా భక్తదంపతులతో బ్రహ్మసూత్రం ఉన్న శివలింగానికి గంగాజలంతో అభిషేకం చేసి స్వామివారిని అలంకరించి ప్రత్యేక పూజలు జరిపించారు. ఈసందర్భంగా అర్చకులు మాట్లాడుతు గత20 నుండి 30యేండ్ల కిందట భక్తులు పుష్కర కోనేటి గంగాజలంతో అభిషేకాల జరిపించేవారని, అదితిరిగి ఈకార్తికమాసంలో కోనేటి పుష్కర గంగాజలంతో స్వామివారు అభిషేకాలు జరిపించుకోవడం భక్తులు చేసుకున్న పుణ్యమేనన్నారు. శివలింగంపై బ్రహ్మసూత్రం ఉన్న శివాలయాలు అరుదుగా ఉంటాయని, ఇలాంటి శివలింగాలను అభిషేకం జరిపించుకోవడం ఎంతో పుణ్యమని, వేయ్యిసార్లు



శివాలయానికి వెలితే ఎంతో పుణ్యం కలుగునో అంతఫలితం కలుగుతుందని, రుద్రాబిషేకం ఒకచోట చేస్తే ఎంతఫలితమో బ్రహ్మసూత్రం ఉన్న శివలింగాన్ని దర్శించుకుంటే కోటిరెట్ల ఫలితం కలుగుతుందని పురాణాలద్వారా పండితులు తెలిపారన్నారు. ఆబ్రహ్మసూత్రం ఉన్న శివాలయం మండల కేంద్రంలో ఉండటం మండల ప్రజలు పూర్వజన్మ సుకృతమన్నారు. ప్రతి సంవత్సరం కార్తికమసంలో సూర్యోదంలో సూర్యకిరణాలు నిటారుగా శివలింగం బ్రహ్మసూత్రంపై ప్రసరించడం ఎంతో గొప్ప విశేషం గా చెప్పుకోవచ్చన్నారు. హరహర మహదేవ శంభోశంకర్ భక్తుల నామస్మరణాలతో ఆలయం మారమ్రోగింది. ఈకార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ పద్మావతి దంపతులు, వైద్యులు డాక్టర్ రాజేంద్రప్రసాద్ దంపతులు, శ్రీనివాస్ సునిత దంపతులు, రాజేందర్ దంపతులు, హత్తిరాం దంపతులు, రమేష్ పార్వతి దంపతులు, రాజుదంపతులు, నరేందర్ దంపతులు, శ్రావణి. కిరణ్మయి, హరిక, సుజిత, రాహుల్, సాయి, అధికసంఖ్యలో భక్తులు ఉన్నారు.



# అన్నం శ్రీనివాసరావు ఆత్మీయ సన్మానాన్ని విజయవంతం చేయండి

*గార్ల, నవంబర్7 ప్రభాతవార్త:*

గార్లమండల గండిగ్రామానికి చె ందిన అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకులు మన అన్నం శ్రీనివాసరావును ఈనెల11న స్థానిక జూనియర్ కళాశాల ఆవరణంలో జిల్లా కలెక్టర్ కె.శంశాక, జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ చేతుల మీదుగా జరిపించే ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ అన్నారు. సోమవారం స్థానిక గ్రామపంచాయితీ ఆవరణంలో బూడిద అరుణ్‌గౌడ్ అద్యక్షతన ఏర్పాటు చేసిన సన్మాన సన్నాహక సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. గండిగ్రామానికి చెందిన అన్నం శ్రీనివాసరావు టెలికం శాఖలో ఉద్యోగం చేసి పదవీవిరమణ అనంతరం సమాజసేవాకార్యక్రమాల వైపు మనసు వెళ్ళడంతో ఖమ్మం పట్టణంలో అన్నం ఫౌండేషన్ స్థాపించి వృద్దులు, వికలాంగులు, అనాధలకు అశ్రమం కల్పించి అక్కున చేర్చుకొని సేవలందించడమే కాక అనాధ శవాలకు దహనసంస్కారాలు జరిపించి ఆత్మలకు శాంతిచేకూరేవిధంగా ఉచితంగా సేవలందిస్తున్నారన్నారు. పాఠ్యపుస్తకాల్లో ఆయన గూర్చి పాఠ్యాంశంగా చేర్చడం ఆయన చేస్తున్న సేవలకు మంచి గుర్తింపు లభించిందని సూచించారు. ప్రపంపవ్యాప్తంగా కరోన మహమ్మారి విజృంభణ కాలంలో ఆయన సంస్థ సేవకులు ప్రాణాలను సైతం లెక్కచేయక ఎందరికో సేవలందించి, కరోనా మహమ్మారితో ప్రాణాలు వదిలిన ఎందరికో దహన సంస్కారాలు జరిపించి మన్ననలు పొందారన్నారు. అంతటి గొప్ప మహనీయుడు మన ఊరువాడు కావడం మనకేంతో గొప్ప అని అలాంటి గొప్ప సంఘసేవకులను ఆత్మీయంగా సన్మానించుకోనే భాగ్యం చేసుకోవడం మన కర్తవ్యమని, ప్రజాప్రతినిధులు, అన్నిపార్టిల నాయకులు, ప్రముఖులు, శ్రేయోభిలాషులు, విద్యావేత్తలు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం సన్మాన కార్యక్రమ నిర్వహణను నడిపించుటకు నిర్వహణ కన్వినర్‌గా బూడిత అరుణ్‌గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో వైస్‌ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్, ఎంపిటిసిలు శీలంశెట్టి రమేష్, మాళోత్ వెంకట్‌లాల్, పార్టిల నాయకులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, కందునూరి శ్రీనివాస్, పానుగంటి రాధాకృష్ణ, జిసక్రు, జడ సత్యనారాయణ, గుండా వెంకటరెడ్డి, తాళ్ళపల్లి కృష్ణ, గిన్నారపు మురళి తారకరామారావు, చేతన ఫౌండేషన్ వెనిగళ్ళ వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు తోడేటి శ్రీనివాస్, యువజన సంఘాల నాయకులు, ప్రముఖులు, తదితరులున్నారు.



## కనువిందు చేసిన కార్తీక దీపోత్సవం

**అలరించిన ఆదిదంపతుల కళ్యాణోత్సవం**

*గూడూరు, నవంబర్ 07, ప్రభాతవార్త*

కార్తీక పౌర్ణమి సందర్భంగా గూడూరులోని సనాతన శివాలయంలో సోమవారం రా త్రి నిర వ్రహించిన లక్ష దిపోత్సవం కనువిందు చేయగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం భక్తులను అలరించింది. వాస్తవానికి ఈ నెల 8న కార్తీక పౌర్ణమి వేడుక ఉన్నప్పటికీ ఆరోజు చంద్ర గ్రహణం కారణంగా సోమవారమే శివాలయంలో ఈ వేడుకలను నిర వ్రహించారు. తొలుత స్వామివారి కాళ్యాణోత్సవం నిర్వహించగా ప్రాంగణంలో ఆలయ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దివ్వెలను మహిళా భక్తులు వెలిగించారు. ఈ సందర్భంగా భక్తుల శివనామస్మరణతో ఆలయం మారుమ్రోగింది. శివాలయంలో సోమవారం వేకువజాము నుండే భక్తుల రద్దీ ప్రారంభం కాగా శివపార్వతులను దర్శించుకొని శివలింగానికి అభిషేకాలు నిర్వహించారు. కళా ్యణోత్సవం, దీపోత్సవం అనంతరం జ్వాలాతోరణ వేడుకను కూడా నిర్వహించారు. కళ్యాణోత్సవంలో తహసిల్దార్ అశోక్‌కుమార్, మాజీ జెడ్పీటీసి నాయిని ధర్మారెడ్డి దంపతులతో పాటు పలువురు దంపతులు పాల్గొని పూజలు చేసారు. సోమవారం నాటి వేడుకల్లో ఆలయ కమిటి చైర్మన్ రవీందర్‌రెడ్డితో పాటు ప్రతినిధులు సాగర్, శ్రీపాల్‌రెడ్డి, శివ, యుగంధర్, మల్లేష్, శ్రీనివాస్, శివకుమార్ తదితరులు పాల్గొనగా కార్తీకమాసోత్సవ వేడుకలకు ఆర్థికసాయమందించిన వారిని



# కొండల్లో కొలువైన వెంకటేశ్వరుడు

రేగొండ, నవంబర్ 7, ప్రభాతవార్త

శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి జజాతర నేటి నుండి మొదలై ఐదు రోజుల పాటు బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని జాతర ఛైర్మన్ కడారి జనార్ధన్ తెలిపారు. రేగొండ మండలంలోని తిరుమలగిరి గ్రామం నుండి కుర్మచలం వెంకటేశ్వర్ల ఇంటి నుండి మేళ తాళాలతో వాయిద్య డబ్బు చప్పుళ్లతో గ్రామం మీదుగా ఊరేగింపుగా కొండల్లో కొలువైన వెంకటేశ్వరుడు ఐదు రోజుల పాటు జరిగే బుగులోని వెంకటేశ్వర బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటి రోజు కొండల్లో కొలువై మంగళవారం చంద్రగ్రహణం సందర్భంగా దర్శనములను నిలిపి వేయనున్నట్లు తెలిపారు. మరుసటి రోజుల బుధవారం నుండి స్వామివారి అభిషేకాలు, వాహనాలు తిరుగుట, ఎడ్లబండ్లు, గుర్రపుబండ్లు, ఏనుగుబండ్లు వివిధ జంతు రూపంలో పోలి ఉన్నటువంటి బండ్లను కొనసాగుతాయని జాతర ఛైర్మన్ కడారి జనార్ధన్ జాతర పురోహితులు కుర్మచలం వెంకటేశ్వర్లు, సర్పంచ్ కట్ల రాణి-మధుసూదన్ రెడ్డి, పాలక మండలి లాంచని దేవేందర్, అమ్ముల సదయ్య, శశిధర్, లింగయ్య పాల్గొన్నారు.



**-భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు**

**-జాతర ఛైర్మన్ కడారి జనార్ధన్**

నేటి నుండి ఐదు రోజుల పాటు జరిగే వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో బాగంగా భక్తులందరికీ వివిధ జిల్లాల నుండి వేలాది మంది భక్తులు సందర్శించి దర్శించుకుంటారని జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా భక్తులకు సౌకర్యార్థంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భక్తుల రాకపోకలను నియంత్రించడం కోసం స్థానిక పోలీస్ సిబ్బందిచే బందోబస్తును నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.




## చిరు ధాన్యాలతోనే పోషక విలువలు

మల్హర్‌రావు, నవంబర్ 7, ప్రభాతవార్త



చిరు ధాన్యాలతోనే పోషక విలువలు అందుతాయని ఏఈఓలు దుర్గాప్రసాద్, మనీషాలు అన్నారు. సోమవారం మండలంలోని నాచారం గ్రామంలో నీతి అయోగ్, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చిరు ధాన్యాల పంటలపై రైతులకు అవగాహన నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..సజ్జ, జొన్న, రాగి, కొర్రలు తదితర చిరు ధాన్యాల పంటలు పండించాలన్నారు. చిరు ధాన్యాల పంటలు సాగు చేయడం ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి, లాభాలు పొందవచ్చునని అన్నారు. చిరు ధాన్యాల్లో పోషక విలువలు ఎక్కువ ఉండడం ద్వారా చిన్నారుల నుంచి బాలింతలు, చిన్న పిల్లల తల్లులు, వృద్ధులు, దీర్ఘకాలిక రోగాలు ఉన్నవారు తినడం ద్వారా రోగ నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. చిరు ధాన్యాల విత్తనాలు సబ్సిడిలో రైతులకు అందజేశారు.

## భారత్ జోడో యాత్రలో పాల్గొన్న నాయకులు

కాటారం, నవంబర్ 7, ప్రభాతవార్త



కాంగ్రెస్ అగ్రనేత రాహూల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర తెలంగాణలో ముగింపు సందర్భంగా సోమవారం జుక్కల్ నియోజకవర్గంలో ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, గోమాస శ్రీనివాస్‌తో కలిసి కాటారం, మల్హార్‌రావు, మహాముత్తారం, మహదేవపూర్, పలిమెల మండలాల నుండి కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నట్లు కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..రాహూల్ పాదయాత్ర ఊపుతో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో, రాష్ట్రంలో తిరిగి పూర్వ వైభవం సంతరించుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ కాటారం మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, పలిమెల ఎంపిపి కురుసం బుచ్చక్క, మహాముత్తారం, మల్హార్‌రావు జెడ్పీటీసీలు శారధ, ఐత కోమల-రాజిరెడ్డి, మహదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాపు, గంగారం సర్పంచ్ తెప్పెల దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫిల్మ్ సర్టిఫికేషన్ నియమితులకు సన్మానం

కాటారం, నవంబర్ 7, ప్రభాతవార్త

సెంట్రల్ బోర్డు ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ సభ్యులుగా నియమితులైన దరువు ఎలలన్న, దేశభక్తుల సుధా రవిలకు బిజేపి కాటారం మండల ప్రధాన కార్యదర్శి పూసాల రాజేంద్ర ప్రసాద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా వారిని కలిసి తీపి పంపకాలు చేసి శాలువాతో ఘనంగా సన్మానించినట్లు రాజేంద్రప్రసాద్ తెలిపారు.



## అనారోగ్య సమస్యలు తలెత్తకుండ విద్యార్థులకు వ్యాక్సినేషన్

మహదేవపూర్, నవంబర్ 7, ప్రభాతవార్త



విద్యార్థులకు అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఉండేందుకుగాను కోవిడ్ అనంతరం వ్యాక్సినేషన్ చేపడుతున్నట్లు ఎంపిపి బన్సోడ రాణిబాయి-రామారావు సోమవారం తెలిపారు. మండలకేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్య సిబ్బందితో విద్యార్థులకు కోవిడ్ అనంతరం కోరింత దగ్గు వంటి సమస్యలు తలెత్తుతున్నందున సమస్యల పరిష్కారం కోసం 10నుండి 16సంవత్సరాల లోపు పిల్లలందరికీ వ్యాక్సిన్ వేస్తున్నట్లు తెలిపారు. 19వ తేదీ వరకు మండలంలోని వివిధ పాఠశాలల్లో వ్యాక్సినేషన్ కార్యక్రమం చేపట్టనున్నట్లు మెడికల్ ఆఫీసర్ తెలిపారు. కావున మండలంలోని అన్ని పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు రోగాల బారిన పడకుండా వ్యాక్సినేషన్ వేసుకోవాలని, తల్లిదండ్రులు కూడా వారి పిల్లలకు వ్యాక్సిన్ వేయించాలని ఎంపిపి రాణిబాయి-రామారావు కోరారు. ఈకార్యక్రమంలో డాక్టర్ రామారావు, హెల్త్ అసిస్టెంట్ రాజా రమణ, వైద్య సిబ్బంది, స్థానిక సర్పంచ్ శ్రీపతి బాపు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ రైతు మృతి

చిట్యాల, నవంబర్ 7, ప్రభాతవార్త



(ఫైల్)లక్ష్మయ్య

మండలకేంద్రానికి చెందిన అల్లం లక్ష్మయ్య అనే రైతు తన వ్యవసాయ భూమికి వెళ్ళి ప్రమాదవశాత్తు ఒడ్డుపై నుండి పడిపోయాడు. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం వరంగల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్లారు. చికిత్స పొందుతూ రైతు లక్ష్మయ్య సోమవారం సాయంత్రం మృతి చెందినట్లు మృతుడి కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

## మృతుల కుటుంబాలకు బిజేపి చేయూత

కాటారం, నవంబర్ 7, ప్రభాతవార్త



కాటారం మండలంలోని గంగారం, బొప్పారం గ్రామాల్లో మృతి చెందిన తెప్పల రాజిరెడ్డి, చీపెల్లి పోషక్క, మంతెన రామయ్య కుటుంబాలను సోమవారం బిజేపి నాయకులు పరామర్శించారు. బిజేపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి సూచనల మేరకు మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి, కుటుంబానికి 25కిలోల బియ్యంను అందజేశారు. ఈపరామర్శ కార్యక్రమంలో బిజేపి మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బండం మల్లారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పర్తిరెడ్డి హన్మయ్య ఉన్నారు.

## మృతుని కుటుంబానికి భూపెల్లి ఆర్థిక సాయం

కాటారం, నవంబర్ 7, ప్రభాతవార్త

మండలంలోని బొప్పారం గ్రామంలో మంతెన రాములు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని టిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ యూత్ అధ్యక్షులు భూపెల్లి రాజు సోమవారం పరామర్శించారు. ఈసందర్భంగా మృతుని ఆత్మశాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం ఆర్థిక సాయం అందజేశారు. ఈపరామర్శలో వారితో పాటు ధన్వాడ యూత్ అధ్యక్షుడు బోడ ఏడుకొండలు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్‌ల ఆవిష్కరణ

భూపాలపల్లి, నవంబర్ 7, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్, ఫోటో టెక్ ఆధ్వర్యంలో ఈనెల 18, 19, 20తేదీలలో కెబిఆర్ కన్వెన్షన్ హల్ ఎల్బీనగర్ హైదరాబాద్‌లో జరిగే ఫోటో ట్రేడ్ ఎక్స్‌పో పోస్టర్‌లను సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ దివాకర టిఎస్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ దివాకర మాట్లాడుతూ..ఫోటోగ్రఫీ రంగంలో వస్తున్న నూతన టెక్నాలజీని అందిపుచ్చుకోవడానికి ఇలాంటి ట్రేడ్ షోలు ఉపయోగపడుతాయని అన్నారు. నిరుద్యోగులుగా ఉండకుండా స్వయం ఉపాధి పొందుతున్న ఫోటో అండ్ వీడియో గ్రాఫర్‌లు ప్రభుత్వం నుండి వచ్చే అన్ని సబ్సిడీ రుణాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. జిల్లా అధ్యక్షులు రఫీ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాల ఫోటోగ్రాఫర్స్,వీడియో గ్రాఫర్‌లు అధిక సంఖ్యలో పాల్గొని ఫోటో ట్రేడ్ ఎక్స్పోను వియవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎండి రఫీ, రాష్ట్ర కార్యదర్శులు నేరేళ్ల శ్రీనివాస్, జల్లారపు ప్రసాద్, భూపాలపల్లి మండల ప్రధాన కార్యదర్శి కార్యూకారి సతీష్, మండల ఫోటో గ్రాఫర్‌లు కొండు మల్లేష్, శ్రీపతి బద్రి, ఎస్‌కె ఇమ్రాన్, మదాసి శ్రీకాంత్, బోయిని ప్రసాద్, వర్మ తదితరులు పాల్గొన్నారు.



## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**-మండల ప్రత్యేకాధికారి శామ్యూల్**

రేగొండ, నవంబర్ 7, ప్రభాతవార్త



మండల ప్రత్యేకాధికారి సోమవారం తిరుమలగిరి గ్రామంలోని బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర సందర్భంగా జాతర పరిసరాల్లో శానిటేషన్, వాటర్ ట్యాంకర్స్ పంపించిప వాటిని చేరినవ లేదా అని పరిశీలించారు. మెడికల్ డిపార్ట్మెంట్ ఏర్పాటు చేసిన స్టాల్స్‌నే పరిశీలించారు. జరుగుతున్నటువంటి పనులను పరిశీలించి టెంపుల్ ఈఓ శ్రీనివాస్‌కి శానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులకు వారి వారి గ్రామాలలో రోడ్డుపైన దుమ్ము లేకుండా వాటరింగ్ చేయుటకు ఆదేశాలు జారీ చేశారు. ఈకార్యక్రమంలో ఎంపడిఓ సురేందర్ గౌడ్, సర్పంచన కట్ల రాణి-మధుసూదన్ రెడ్డి, జాతర కమిటీ ఛైర్మన్ కడారి జనార్ధన్, కార్యదర్శులు, పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ ప్రభుత్వం కార్మికుల శ్రమ దోపిడికి గురి చేస్తోంది

**-ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు దొంగల రాజేందర్**

భూపాలపల్లి, నవంబర్ 7, ప్రభాతవార్త



టిఆర్ఎస్ ప్రభుత్వం గిరిజన ఆశ్రమ హస్టల్, పాఠశాలలో పని చేస్తున్న కార్మికుల శ్రమ దోపిడికి గురి చేస్తుందని బిజేపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దొంగల రాజేందర్ అన్నారు. జిల్లాకేంద్రంలో గత 10రోజులుగా తెలంగాణ రాష్ట్ర గిరిజన హస్టల్లు, పాఠశాలలకు సంబంధించిన దినసరి వర్కర్‌లు చేస్తున్న సమ్మెకు ఓబీసీ మోర్చా పూర్తి మద్ధతు సంఘీభావం తెలుపుతున్నట్లు ప్రకటించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వారి డిమాండ్లను పరిష్కారించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బిజేపి నాయకులు బట్టు రవి, కంబాల రాజయ్య, కార్మికులు కిషన్ నాయక్, రామ్‌సింగ్, సరోజన, స్వామి, పాపయ్య, స్వరూప, ఎర్రక్క, విజయ, సరోజన తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు పోలీసులు భరోసా కల్పించాలి

**-జిల్లా ఎస్‌పి జె.సురేందర్ రెడ్డి**

భూపాలపల్లి, నవంబర్ 7, ప్రభాతవార్త



జిల్లా పోలీసులు సమస్యలతో వచ్చే ప్రలజు, బాధితులకు భరోసా కల్పించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్‌పి జె.సురేందర్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి 16ఫిర్యాదులు రాగా, ఫిర్యాదుదారులతో ఎస్‌పి మాట్లాడి వారి నుండి వినతులు స్వీకరించి, సంబంధిత పోలీసు అధికారులకు చట్టపరంగా న్యాయం చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

## కార్మికుల మృతికి ఏఐటియుసీ ఆధ్వర్యంలో మౌనం

భూపాలపల్లి, నవంబర్ 7, ప్రభాతవార్త



ఇటీవల మరణించిన కార్మికుల మృతికి ఫస్ట్ షిఫ్ట్‌లో ఏఐటియుసీ ఆధ్వర్యంలో మౌనం పాటించినట్లు భూపాలపల్లి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్ సోమ వారం తెలిపారు. వివిధ కారణాలతో మరణించిన కార్మికుల ఆత్మశాంతి చేకూరాలని రెండు నిమిషాల మౌనం పాటించినట్లు వారు తెలిపారు.

## సమైక్య భవనంలో మౌళిక వసతులను కల్పించాలని ఎమ్మెల్యేకి వినతి

రాయపర్తి, నవంబర్ 7, ప్రభాతవార్త



మండల సమైక్య భవనంలో వసతులు కల్పించాలని బృందావన మండల మహిళా సమైక్య నూతన అధ్యక్షురాలు, ఎడ్ల అరుణ, కార్యవర్గ సభ్యులు సోమవారం ఎమ్మెల్యే అరూరి రమేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరూరి రమేష మాట్లాడుతూ వర్ధన్నపేట మండల సమైఖ్యను రాష్ట్రంలోనే ఆదర్శ మండల సమైక్యంగా తీర్చిదిద్దుటకు సిబ్బంది సమన్వయ సహకారంతో నూతన కార్యవర్గ సభ్యులు కృషి చేయాలని కోరారు. మహిళా సంక్షేమ అభివృద్ధి కోసం తను అన్ని విధాల సంపూర్ణ సహకారం అందిస్తానని హామి ఇచ్చారు. మౌళిక వసతుల కల్పనకు వెంటనే పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎంపిపి అన్నమనేని అప్పారావు, వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ అంగుడోతు అరుణ, ఆత్మ చైర్‌పర్సన్ గుజ్జ గోపాలరావు, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తుళ్ల కుమారస్వామి, మండల సమైక్య నూతన అధ్యక్షురాలు ఎడ్ల అరుణ, సహాయ కార్యదర్శి శ్రావణి, ఇల్లంద క్లస్టర్ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య, గంగ, నర్మద గ్రామైక్య సంఘాల ప్రతినిధులు మౌనిక, కవిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ దివాకర్ టియస్**

భూపాలపల్లి, నవంబర్ 7, ప్రభాతవార్త

ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ దివాకర టియస్ సంబంధిత అధికారులకు ఆదేవాలు జారీ చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమంలో ప్రజలనుండి వివిధ సమస్యలపై వచ్చిన వినతులను ఆయన స్వీకరించారు. ప్రజావాణీలో వివిధ సమస్యలపై 27దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. కలెక్టర్ కార్యాలయ అధికారులు, పాల్గొన్నారు.



## పంటలకు పందుల బెడద

**-పంటచేలకు రైతుల కాపలా**

**-కట్టడికి కుక్కల అరుపుల మైకులు**

(పరకాల-ప్రభాతవార్త)

పరకాల మండలంలోని వివిధ గ్రామాలలో పందులు పంటచేలను నాశనం చేస్తున్నయి.జనారణ్యంలోకి పందులతో పాటు అడవి పందులు కూడా ఉన్నాయని రైతులు చెబుతున్నారు.ప్రతిరోజు రాత్రి పంట చేల్లపై పందులు దాడి చూస్తూ పత్తి, కూరగాయల పంటచెల్లను నష్టపరుస్తున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అప్పులు చేసి సేద్యం చేసు_ంటే చూస్తుండగానే మేకుమ్మడిగా వస్తున్న పందుల మంద పంటచేలను దుక్కి దెన్నినట్లుగా నష్టానికి గురి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఒకవైపు చలి విపరీతంగా ఉన్నప్పటికీ కాపలా కాయాల్సిన దుర్భర పరిస్థితి నెలకొన్నాయని చెబుతున్నారు.ఈ క్రమంలో రైతులు కుక్క అరుపులను రికార్డు చేసి ప ంట చెల్ల వద్ద మైకులు అమర్చుకుంటున్నారు.అయినప్పటికీ పందుల బెడద తప్పడం లేదని చెబుతున్నారు.ఆ చలి మంటలు మైకుల ద్వారా కుక్కల అరుపులు ఏర్పాటు చేసినప్పటికీ ఆ పందులు దాడి ఆగడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సేద్యం చేయడానికి పంట పెట్టుబడి పెట్టగా అది కూడా వచ్చేలా లేదని ఆందోళన చెందుతున్నారు.ఇటీవల పరకాల శివారులో పంట చెల్ల రైతులు ప ందుల బెడదను నివారించడానికి పరకాల పురపాలక సంఘం కమిషనర్‌కు రైతులు వినతి పత్రం సమర్పించారు కూడా.కాగా పాములు తెళ్ళ మధ్య బిక్కు బిక్కు మంటూ పంట చెల్లకు కాపలా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆందోళన వ్యక్తం

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు



# మండల సభలో లేవనెత్తిన సమస్యలపై పట్టింపు లేని అధికారులు

**- చేసిన పనులకు బిల్లులు రాక కన్నీరు పెడుతున్న సర్పంచులు**

**- మూడు నెలలకొకసారి జరిగే సమావేశానికి మూడు గంటలు కేటాయించని అధికారులు**

**- ప్రతి సభలో కొన్ని శాఖల పైనే చర్చలు**

*మహబూబాబాద్ రూరల్, నవంబర్ 07, ప్రభాతవార్త:*

ప్రతి మూడు నెలలకొకసారి వివిధ గ్రామాలలో నెలకొన్న అనేక సమస్యలపై మండల స్థాయి వివిధ శాఖల అధికారులతో ప్రజాప్రతినిధులు మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశంలో చర్చించడం జరుగుతుంది. ఆ సమయంలో చర్చించిన సమస్యలపై అధికారులు కొంచెమైనా పరిష్కార మార్గం చూపుతారనే ఆశ మాత్రం ఉండదు. ఎందుకంటే ప్రతి మండల సభలో పలుమార్లు గ్రామాలలో ఉన్న సమస్యలను పెండింగ్ బిల్లులపై సర్పంచులు, ఎంపీటీసీలు, సభ దృష్టికి తీసుకువచ్చినప్పటికీ అప్పటివరకే పొంతన లేని సమాధానాలు చెపుతూ కాలయాపన చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు సర్పంచులలో వస్తున్నాయి. దానిలో భాగంగానే సోమవారం జిల్లా కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపి భూక్యా మౌనిక అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, వైస్ ఎంపీపి యల్ది మల్లయ్య గౌడ్‌తో పాటు జిల్లా ప్రజాపరిషత్ కోఆప్షన్ సభ్యులు మహ్మద్ పాషా మాట్లాడుతూ ప్రతి మండల సభకు కొన్ని శాఖల అధికారులు హాజరు కాకుండా వారికి సంబంధించిన కింది స్థాయి సిబ్బందిని పంపడం వలన విధుల పట్ల అధికారులకు ఉన్న శ్రద్ధ ఏమిటో అర్థమవుతుందని, కొన్ని శాఖల పైన సమస్యలు చర్చించి మిగతా శాఖలను పట్టించుకోకుండా, సమస్యలపై చర్చించకుండా వదిలివేయడం వలన నెలలు గడుస్తున్నా ఎక్కడేసిన గొంగళి అక్కడ లాగానే సమస్యలు మిగిలిపోతున్నాయని, దీంతో ప్రజలు మమ్ములను అసహ్యించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి పనులు చేసినప్పటికీ సంవత్సరాల కొద్దీ బిల్లులు రాకపోతే మా పరిస్థితి ఏమిటని సభ దృష్టికి సర్పంచులు తీసుకువస్తూ ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి కార్యక్రమం గ్రామాలలో మా ద్వారానే జరిపిస్తున్నారని అలాంటి సమయంలో ఖర్చులైనా అప్పులు తెచ్చి కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, అలాంటి నిధులు కూడా రాకపోవడం వలన ఇబ్బందులు పడుతున్నామన్నారు. కొంతమంది అధికారులు నిర్లక్ష్యంగా ఉండడం వలన గ్రామాలలో నెలకొని ఉన్న అనేక సమస్యలు ఏళ్ల తరబడి అలాగే ఉంటున్నాయని ఇప్పటికైనా సమస్యల పరిష్కారం కోసం అధికారులు నిర్లక్ష్యం వీడాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహశీల్దార్ త్రినాధ్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

*మహబూబాబాద్, నవంబర్ 07, ప్రభాతవార్త:*

జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజా సమస్యలను అధికారులు పెండింగ్‌లో లేకుండా సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమావేశ మందిరంలో ప్రజావాణిలో భాగంగా అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్‌తో కలిసి ప్రజల నుండి వినతిపత్రాలను స్వీకరించారు. దీనిలో భాగంగానే జిల్లాలోని నెల్లికుదురు మండలం, ఎర్రబెల్లి గూడెం సొసైటీ తండలో గ్రానైట్ క్వారీల వలన నీరు కలుషితమవుతున్నాయని, దీంతో ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నారని న్యాయం చేయాలని భూక్యా సంజీవనాయక్ విన్నవించుకున్నారు. వారసత్వంగా వచ్చిన పట్టా భూమిని తన అన్న బెదిరించి తన కుటుంబ సభ్యులతో గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగిందని, తనకు న్యాయం చేయాలని దంతాలపల్లి గ్రామం నుండి యేళ్ల రఘు ధరఖాస్తు చేసుకున్నారు. తనకున్న ఎకరం భూమి ధరణి వచ్చినప్పటి నుండి పట్టా కావడం లేదని నెల్లికుదురు మండలంలోని పీర్యా తండ గ్రామానికి చెందిన వాంకుడోతు కైక ధరఖాస్తు చేసుకున్నారు. కేసముద్రం మండలం నారాయణ పురం గ్రామం నుండి వితంతువు ఫించను కోసం గుగులోతు కల్పన ధరఖాస్తు చేసుకోవడం జరిగింది. ఈ సమస్యలను అధికారులు త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు అధికారులను సూచించారు.



## పెండింగ్ కేసులపై నిర్లక్ష్యం చూపరాదు

**- పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్పీ సదయ్య**

*మహబూబాబాద్ రూరల్, నవంబర్ 07, ప్రభాతవార్త:*

నిత్యం ప్రజలు వివిధ రకాల సమస్యలతో స్టేషన్‌కు వస్తుంటారని అలాంటి వారి సమస్యల పట్ల నిర్లక్ష్యం చూపకుండా సత్వరమే పరిష్కరించాలని మహబూబాబాద్ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సదయ్య అన్నారు. ప్రతి సంవత్సరం పోలీస్ స్టేషన్లను తనిఖీ చేసే భాగంలో సోమవారం జిల్లా కేంద్రంలోని రూరల్ పోలీస్ స్టేషన్‌ను డిఎస్పీ తనిఖీ చేసి పలు సమస్యలతో పాటు పోలీస్ సిబ్బంది సాదకబాధకాలను, విధుల పట్ల తీసుకుంటున్న జాగ్రతత్తలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీస్ అధికారులు పోలీస్ స్టేషన్లో ఉన్న పెండింగ్ కేసులపై నిర్లక్ష్యం చూపకూడదని, ప్రజల పట్ల స్నేహభావంతో ఉంటూ వారి సమ స్యల పరిష్కారానికి చొరవ చూపాలని, మారుతున్న కాలానికి అనుగుణంగా ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం ప్రతి ఒక్కరు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై అరుణ్ కుమార్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ధరణి సమస్యలను పరిష్కరించాలి

**- అదనపు కలెక్టర్‌కు సిపిఐ వినతి**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, నవంబర్ 07, ప్రభాతవార్త:*

అనునిత్యం ధరణి పోర్టల్‌లోని సమస్యల లోపాలు పరిష్కారం కాకపోవడం వలన సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి. అజయ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ధరణి పోర్టల్ సమస్యలపై ప్రజావాణిలో జాయింట్ కలెక్టర్లు అభిలాష అభినవ్, ఎం. డేవిడ్‌లకు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ కేంద్రంలోని కొంతమంది స్థలాల యజమానులకు ధరణి పోర్టల్ వలన ఇబ్బందులు పడుతున్నారని, సొంత భూములు కూడా ధరణిలో కనబడట్లేదని పేర్కొన్నారు. ఈ సమస్యను అధికారులు త్వరగా పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్, పురుషోత్తం, నారాయణ, వీరవెల్లి రవి, మాలోత్ రవీందర్, పాల్గొన్నారు.




## జర్నలిస్టులకు రెండో విడత అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలి

*మహబూబాబాద్, నవంబర్ 07, ప్రభాతవార్త:*

ప్రభుత్వం 239 జీవో ప్రకారం ద్వారా 555 మంది జర్నలిస్టులు ధరఖాస్తు చేసుకోగా అందులో మొదటి విడతగా 250 మందికి అక్రిటిడేషన్ కార్డులు మంజూరు చేశారని, ఇందులో ఇండిపెండెంట్ జర్నలిస్టులు కేవలం 11 మంది ధరఖాస్తులు చేసుకోగా ఒక్కరికి కూడా మంజూరు చేయలేదని జర్నలిస్టు సంఘం నాయకులు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణిలో జర్నలిస్టులు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని అదనపు కలెక్టర్లు అభిలాష అభినవ్, ఎం. డేవిడ్‌లకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో దొంతు యాదగిరి, బాల్నె సుమన్, గుండోజు సుబ్రహ్మణ్యం, ఉదయ్‌ధీర్, గుండోజు దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.



## 10 నుండి 16 సం॥లలోపు పిల్లలు టిడి వ్యాక్సినేషన్ వేయించుకోవాలి

*మహబూబాబాద్ అగ్రికల్చర్, నవంబర్ 07, ప్రభాతవార్త:*

ప్రభుత్వం ఈ నెల 19వ తేది వరకు 10 నుండి 16 సం॥లలోపు పిల్లలకు తప్పనిసరిగా టిడి వ్యాక్సినేషన్ వేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, దానిలో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో టిడి వ్యాక్సినేషన్ వేయడం జరుగుతుందని జిల్లా వైద్యారోగ్య అధికారి డా॥ హరీష్ రాజ్ అన్నారు. అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టిడి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులకు వేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు రాజేంద్రప్రసాద్, స్రవంతి, రామకృష్ణ, రత్నకుమారి, విజయకుమారి, సుమలత, కృష్ణవేణి, శిరీష, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఆలయంలో జ్వాలా తోరణం

*కురవి, నవంబర్ 07, ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో సోమవారం జ్వాలాతోరణం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వేదపండితులు, అర్చకుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను నిర్వహించి అనంతరం కొవ్వత్తుల వెలుగులో జ్వాలా తోరణం భక్తులు దాటుకుంటూ భక్తి పారవశ్యంలో మునిగి తేలారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సత్యనారాయణ, చైర్మన్ బదావత్ రాము నాయక్, ఆలయ అర్చకులు అనిల్ కుమార్ శర్మ, శ్రీనివాస్, విజయ్, శివయ్య, తేజ, బాలక్రిష్ణ, శ్రీకాంత్, గ్రామస్తులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



# పిల్లలకు తప్పనిసరిగా టిడి టీకా వేయించాలి

*దంతాలపల్లి, నవంబర్ 07, ప్రభాతవార్త*

ప్రభుత్వ ఆదేశాల ప్రకారం 10 నుండి 16 సం॥ల లోపు విద్యార్ధులకు టిడి వ్యాక్సినేషన్ తప్పనిసరిగా వేయించాలని మండల వైద్యాధికారి విజయ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్ధులకు టిడి వ్యాక్సినేషన్ వేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్ధుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్ధులకు తప్పనిసరిగా టీకా వేయించాలని, దాంతో వివిధ రకాల వ్యాధుల నుండి దూరం చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు బాలాజి, కళావతి, ఎల్లమ్మ, సుగుణమ్మ, అమరావతి, ప్రధానో పాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, విద్యార్ధులు, తదితరులు పాల్గొన్నారు.



**చిన్నగూడురులో.....**

చిన్నగూడూరు ః ప్రభుత్వ ఆదేశాల ప్రకారం 10 నుండి 16 సం॥ల లోపు విద్యార్ధులకు టిడి వ్యాక్సినేషన్ తప్పనిసరిగా వేయించాలని ప్రాధమిక వైద్యారోగ్య అధికారి డా॥ కర్ణాకర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఉగ్గంపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల నందు 5వ తరగతి నుండి 10వ తరగతి చదువుతున్న పిల్లలకు టిడి వ్యాక్సినేషన్ వేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని సబ్ సెంటర్లో విద్యార్ధులు టిడి వ్యాక్సినేషన్ తీసుకోవాలన్నారు. నేటి నుండి రెండు వారాల వరకు ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం జరుగుతుందని, కావున స్కూలు పిల్లలు తప్పనిసరిగా ఈ వ్యాక్సినేషన్ వేయించుకోవాలన్నారు. దీనివలన పిల్లలలో డిఫ్తీరియా, తదితర వ్యాధుల నుండి దూరంగా ఉండవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు వెంకటేశ్వర్లు ,రాధాకుమారి, ఏఎన్ఎంలు భారతి,నర్సుభాయి, వనిత, శ్యామల,శ్రీవాణి, ఆశాకార్యకర్తలు, ఉపాధ్యా యులు, గ్రామస్తులు,విద్యార్ధులు పాల్గొన్నారు.



## సమరభేరి సభతో మాలల సత్తాచాటుదాం ః మాలమహానాడు

*నెల్లికుదురు,నవంబర్ 7,ప్రభాతవార్త*

వరంగల్లో ఈ నెల 18న జరుపతలపెట్టిన మాలల సమరభేరి సభను విజయవంతం చేసి సమైఖ్యతతో మాలల సత్తాచాటుదాం అని జాతీయ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలో సమరభేరి సభపై సన్నాహక సమావేశం మండల అధ్యక్షులు కారెం ప్రశాంత్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా జాతీయ ప్రధాన కార్యదర్శి బైరి రమేష్,పోలిట్భ్యూరో చైర్మెన్ అశోద బాస్కర్తో కలిసి ఆయన మాట్లాడుతూ...రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ సబ్ప్లాన్ నిధులను వారి సంక్షేమానికి ఖర్చుచేయకుండా ప్రాజెక్టులకు మళ్ళించి దళితులకు మోసం చేశారని రాష్ట్ర ప్రభుత్వంపై విరుచుకుపడా ్డరు. దళితబంధు పథకాన్ని జనాభ ప్రాతిపాదికన అందేలా చర్య తీసుకోవా లన్నారు. రాజకీయంగా దళితులకు సముచిత స్థానం కల్పించాల నా న్నరు.మాలల అభ్యున్నతికై ఈ నెల 18న చేపట్టిన వరంగల్ సభను విజయవంతం చేయాలని పిలుపునిచా ్చరు.ఈ కార్యక్రమంలో జల్లా అధ్యక్షులు గుర్రాల లింగయ్య,కార్యదర్శి దాసరి యాకయ్య,ప్రచార కార్యదర్శి చదల యాకయ్య,అంద్దంకి యువసేన మండల అధ్యక్షులు బాణాల సంజీవ,మాదరి ప్రశాంత్,నాయకులు పెరుమాండ్ల మురళి,పగిడిపెల్లి రాములు,జొంజిరాల రమేష్,గార అనీల్తోపాటు వివిద గ్రామాల అధ్యక్ష,కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## జాతర ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

*కురవి, నవంబర్ 07, ప్రభాతవార్తః*

మండలంలోని కందికొండ గుట్ట వద్ద జాతర ఏర్పాట్లను సోమవారం అధికారులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎంపిపి గుగులోతు పద్మావతి రవినాయక్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి రోజున నిర్వహించే జాతరను ఈ నెల 9వ తేదీన నిర్వహించనున్నట్లు జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు తగు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సరస్వతి, తహశీల్ధారు ఇమ్మాన్యుయలల్, అధికారులు రఘుపతి రెడ్డి, సర్పంచ్ వద్దూరి పద్మ, ఎస్సై నరేష్, డా॥ గోపి, వివిధ శాఖల అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



## శివాలయానికి పంపుమోటారు వితరణ

*గార్ల, నవంబర్7 ప్రభాతవార్తః*

మండల కేంద్రంలోని శ్రీభవాని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయానికి మండలకేంద్రానికి చెందిన శ్రీధర్మశాస్త్ర సేవా సమితి ట్రస్ట్ ఆద్వర్యంలో 1హెచ్పి పంపుమోటారును వితరణం చేశారు. సోమవారం ట్రస్ట్ కమిటి సభ్యులు పాల్గొని వి.వెంకటేశ్వర్లు రాణాప్రతాప్ శర్మ చేతుల మీదుగా పంప్సెట్ను ప్రారంభించి ఆలయ అర్చకులు నంగునూరి ప్రవీణ్కుమార్ శర్మకు అందించినట్లు ట్రస్ట్ సభ్యులు కట్టా రమేష్ స్వామి తెలిపారు. ఈకార్యక్రమంలో కమిటి సభ్యులు కట్టా రమేష్ స్వామి, గజ్జి రామయ్యస్వామి, నాగరాజు, రాజు, డిజె శ్రీను, వెంపటి మణి



# తొర్రూరు వార్త

## గోపా డివిజన్ ఉపాధ్యక్షునిగా కొమురెల్లి

*చిన్నగూడూరు, నవంబర్ 07, ప్రభాతవార్త*



గోపా డివిజన్ ఉపాధ్యక్షునిగా భర్తపురం కొమురెల్లి ఎంపికయినట్లు సంఘం జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రం లోని లయన్స్ క్లబ్లో డివిజన్ కమిటీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో మండల కేంద్రంలోని ఉగ్గంపల్లి గ్రామానికి చెందిన భర్తపురం కొమురెల్లి తొర్రూరు డివిజన్ ఉపాధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న ట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన వారికి పేరుపేరు నా కృతజ్ఞతలు తెలుపుకుంటూ, గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (గోపా) సంఘానికి నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వేణు, గాడిపల్లి శ్రీనివాస్, నాయకులు అనిల్, శ్రీపాల్, బాబు, వెంకన్న, ప్రవీణ్, రవీందర్, పాల్గొన్నారు.

## విద్యార్ధులు మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలి

### - ఎస్సై సతీష్

*మరిపెడ, నవంబర్ 07, ప్రభాతవార్తః*

విద్యార్ధినీ విద్యార్ధులు మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలని ఎస్సై సతీష్ అన్నారు. సోమవారం మున్సిపాలిటీ కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్



జూనియర్ కళాశాలలోని విద్యార్ధులకు మనలో మార్పు కార్యక్రమంలో భాగంగా గంజాయి సాగుచేయడం, వ్యాపారం చేయడం వలన కలిగే అనర్ధాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్ధాలు, సారాయి, గంజాయికి దూరంగా ఉండి లక్ష్యసాధనతో ముందుకెళ్లాలన్నారు. చెడు అలవాట్లకు బానిసలైన వారితో స్నేహం చేయరాదన్నారు. ఈ సదస్సులో పోలీస్ సిబ్బంది, కళాశాల బృందం, తదితరులు పాల్గొన్నారు.

## భారీగా గుడుంబా తయారి సామాగ్రి పట్టివేత

*రాయపర్తి, నవంబర్ 7, ప్రభాతవార్త*

రాయపర్తి మండలంలో ఆదివారం రాత్రి నిర్వహించిన రూట్ వాచ్లో ఒక భాగంగా బొలెరో ట్రక్కులో తరలిస్తున్న 2550 కిలోల నల్ల బెల్లం, 300 కిలోల పటికను స్వాధీనం పర్చుకున్నట్లు ఎక్సైజ్ సిఐ పవన్ తెలిపారు. బెల్లం పట్టిక తరళిస్తున్న ఇద్దరు నిందులు పరారీలో ఉన్నారని, బొలేరో వాహనాన్ని, నల్లబెల్లం, పటికలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ చూపిన హెడ్ కానిస్టేబుల్ శ్రీధర్, కానిస్టేబుల్ పోతు రమేష్, డ్రైవర్లు రవి, శేఖర్లను ప్రత్యేకంగా అభినందించారు.



# ఆయిల్‌పామ్ పంట సాగుపై దృష్టి సారించాలి

గూడూరు, నవంబర్ 7, ప్రభాతవార్త

ఆయిల్‌పామ్ పంట సాగుపై రైతులు దృష్టి సారించాలని, ఇతర పంటలకంటే ఈ పంట ద్వారా అధిక ఆదాయం పొందవచ్చని మహబూబాబాద్ ఎడిఎ లక్ష్మీనారాయణ అన్నారు. గూడూరు శివారులోని వడ్డెరగూడెంలో ఉన్న రైతువేదిక భవనంలో సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. అయిల్‌పామ్ పంట సాగు చేయడం వల్ల కోతుల బెడద నుండి తప్పించుకునే అవకాశం ఉందన్నారు. ఈ పంట సాగు చేసేందుకు ముందుకొచ్చే రైతులకు మొక్కలపై సబ్సిడితో పాటు రెండు నుండి మూడు సంవత్సరాల వరకు నిర్వహణ వ్యయాన్ని కూడా ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఆసక్తి ఉన్న రైతులు తమ వ్యవసాయ క్లస్టర్లలోని అధికారులను కలిసి సం ప్రదించాలన్నారు. మల్యాల కృషి విజ్ఞాన కేంద్రం నుండి ఈ సదస్సులో పాల్గొన్న శాస్త్రజ్ఞులు వ్యవసాయ సంబంధ శాఖలలోని అభివృద్ధి కార్యక్రమాలు, ఆహార పంటల అభివృద్ధి, అపరాల సాగు యొక్క ఆవశ్యకత, నూనె గింజల పంటల సాగు విస్తీర్ణం పెంపు వంటి అంశాల గురించి రైతులకు వివరించారు. రైతుల సంక్షేమం కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల గురించి, వాటిని సద్వినియోగం చేసుకోవడం గురించి కూడా తెలియజేసారు. మత్స్యశాఖలో చేపల చెరువుల నిర్మాణం, ఉద్యానవన శాఖలో వివిధ పంటల సాగుపై ఉన్న సబ్సిడి వివరాలను, డ్రిప్ సాగు వివరాలపై అవగాహన కలిగించారు. వరి, మొక్కజొన్న, ప్రత్తి, మిరప సాగులో ఆశిస్తున్న పురుగులు, తెగుళ్ల వాటి నివారణకు చేపట్టాల్సి న యాజమాన్య పద్దతుల గురించి వివరించారు. ఈ సదస్సులో జెడ్పీటీసి సభ్యురాలు సుచిత్ర, సర్పంచ్ రమేష్‌నాయక్, కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ మాలతి, శాస్త్రవేత్త కిషోర్‌కుమార్, మండల వ్యవసాయాధికారి రాకేష్ పాల్గొన్నారు.







## డప్పులు పంపిణి చేసిన టిఆర్ఎస్

గూడూరు, నవంబర్ 7, ప్రభాతవార్త

మండలంలోని వెంగంపేట గ్రామానికి చెందిన డప్పు కళాకారులకు టిఆర్ఎస్‌పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో డప్పులు పంపిణి చేసారు. ఈమేరకు



సోమవారం వెంగంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ డప్పు కళాకారులను ప్రోత్సహించే క్రమంలో వారికి డప్పులను ఉచితంగా అందజేయడం జరుగుతున్నదన్నారు. మునుగోడు ఉప ఎన్నికలో టిఆర్ఎస్ అభ్యర్థి విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సూర్యనారాయణ, కట్ల విష్ణు, కుందూరు శోభన్‌రెడ్డి, సాయిలు, వెంకట్‌రెడ్డి, రాజాలు, యాకస్వామి, సూరయ్య, లింగయ్య, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వరికోత మిషన్ల చార్జీలను సవరించాలి

గూడూరు, నవంబర్ 7, ప్రభాతవార్త

వరికోతల సీజన్ ప్రారంభమైనందున వరి కోతకు ఉపయోగించే హార్వెస్టర్లు, ట్రాక్ మిషన్లకు వసూలు చేసే చార్జీలను సవరించేందుకు చర్యలు చేపట్టాలని గూడూరు గ్రామానికి చెందిన రైతులు సర్పంచ్ రమేష్‌నాయక్‌కు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు సోమవారం గ్రామపంచాయతి కార్యాలయ ప్రాంగణంలో సమావేశమైన రైతులు తమ పరిస్థితిని సర్పంచ్‌కు వివరించారు. ప్రతి సంవత్సరం వానాకాలం, యాసంగి సాగు సందర్భంగా వరి కోతల కొరకు బయటి ప్రాంతాల నుండి వరికోత మిషన్లు తెప్పించి నిర్వహిస్తున్న స్థానిక ఏజెంట్లు రైతుల నుండి అధిక రేట్లు వసూలు చేస్తున్నారని వాపోయారు. వరికోత యంత్రాలైన టూవీలర్, ఫోర్‌వీలర్, ట్రాక్ మిషన్లను రైతులు ఉపయోగించుకోలేని ధరలు చెపుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. అనేక సమస్యల మధ్య కష్టపడి వరి సాగు చేస్తున్న రైతులకు వరికోత మిషన్లకు వసూలు చేస్తున్న రేట్లు భారంగా మారాయన్నారు. ఇతర మండలాల్లో వసూలు చేస్తున్న ధరల కంటే ఇక్కడ ఎక్కువ తీసుకుంటున్నారన్నారు. రైతుల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వరికోత మిషన్ల యజమానులు, ఏజెంట్లతో మాట్లాడి ఇతర మండలాల్లో వసూలు చేస్తున్న మొత్తాలను బేరీజు వేసి ఇక్కడ కూడా ఆ ధరలను అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని సర్పంచ్‌ను రైతులు కోరారు. కాగా దీనిపై చర్చలు ఒక కొలిక్కి రాని పరిస్థితిలో సమావేశాన్ని మరో రోజుకు వాయిదా వేసినట్లు సర్పంచ్ రమేష్‌నాయక్ తెలిపారు.



## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

గంగారం, నవంబర్ 7, ప్రభాతవార్త

మండలంలోని దుబ్బగూడెం గ్రామానికి చెందిన ఈసం దేవేంద్రకు సిఎం సహాయనిధి నుండి మంజూరైన రూ.60 వేల ఆర్థికసహాయ చెక్కును



టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇర్ప సారయ్య సదరు లబ్దిదారులకు అందజేసారు. చెక్కు పంపిణి సందర్భంగా సోమవారం ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సారయ్య మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు జగదీశ్వర్‌ల సహకారంతో దేవేంద్రకు సిఎం సహాయనిధి నుండి సాయమందిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఈసం సమ్మయ్య, ఇస్లావత్ బాలాజీ, కోమట్లగూడెం సర్పంచ్ గొగ్గల సుగుణలక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, జనగం రవి, వెంకన్న, నర్సింగరావు, రవీందర్‌రావు, ప్రసాద్ పాల్గొన్నారు.

## రాహుల్‌తో కలిసి...యాత్రలో కదిలి...

గూడూరు, నవంబర్ 7, ప్రభాతవార్త

ఏఐసిసి నాయకుడు రాహుల్‌గాంధీ కొనసాగిస్తున్న భారత్‌జోడో యాత్రలో ఆయనతో కలిసి పాల్గొనడం తనకు గర్వంగా ఉందని మండలానికి చెందిన యువజన కాంగ్రెస్ జిల్లా నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్ ఆనందం వ్యక్తం చేసారు. భారత్‌జోడో యాత్ర తెలంగాణా రాష్ట్రంలో ప్రవేశించిన తర్వాత హైదరాబాద్ శివారులో గత నెల 29 నుండి రాహుల్ పాదయాత్ర కొనసాగుతున్నదని, జడ్చర్ల నుండి ప్రారంభమైన ఈ యాత్రలో తాను కూడా పాల్గొని రాహుల్‌గాంధీతో కాలు కలిపానన్నారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం కలిపి 25 కిలోమీటర్ల చొప్పున పాదయాత్ర కొనసాగిందన్నారు. దేశంలో, ఇటు రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా వ్యతిరేక పాలనపై ప్రజలను చైతన్య పరిచి వారిని పోరాటాల వైపు సంఘటితం చేసేందుకు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు కొనసాగుతున్న ఈ భారత్‌జోడో యాత్ర సర్వత్రా విజయవంతమవుతున్నదన్నారు. తాను కూడా యాత్రలో పాల్గొనేందుకు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అవకాశం ఇవ్వడం పట్ల సతీష్‌గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.



## తేమశాతం తక్కువగా ఉన్న పంట ఉత్పత్తులు తేవాలి

కేసముద్రం, నవంబర్ 7, ప్రభాతవార్త

తేమశాతం తక్కువగా ఉన్న మొక్కజొన్న, వరి ధాన్యాన్ని మాత్రమే మార్కెట్‌కు తీసుకురావాలని కేసముద్రం మార్కెట్ చైర్మన్ మ ర్రి నారాయణరావు రైతులకు విజ్ఞప్తి చేసారు. మార్కెట్‌లో ఆరబోసిన వరి, మక్కజొన్న ఉత్పత్తులను ఆదివారం ఆయన పరిశీలించారు. తేమశాతం ఎక్కువగా ఉన్న ఉత్పత్తులను రైతులు మార్కెట్‌కు తీసుకురావడం వల్ల వాటిని యార్డులో ఆరబోస్తున్నారని, దీనివల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. యార్డులో వీటిని ఆరబెట్టడం వల్ల ఇతర ఉత్పత్తులతో మార్కెట్‌కు వచ్చిన రైతులు స్థలాబావంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇక నుండి మార్కెట్ గేటు మూసి వేసి వరి, మొక్కజొన్న తేమశాతం చూసిన తర్వాతనే లోనికి అనుమతించడం జరుగుతుందన్నారు. తేమశాతం ఎక్కువగా ఉన్న ఉత్పత్తులతో వచ్చిన వాహనాలను మార్కెట్‌లోకి అనుమతించబోమని చైర్మన్ స్పష్టం చేసారు. రైతు సోదరులు ఈ విశయాన్ని గమనించి సహకరించాలని చైర్మన్ నారాయణరావు కోరారు.



## గోపా డివిజన్ అధ్యక్షుడిగా సమ్మయ్యగౌడ్

కేసముద్రం, నవంబర్ 7, ప్రభాతవార్త

గౌడ అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్ స అసోసియేషన్ (గోపా) మహబూబాబాద్ డివిజన్ అధ్యక్షుడిగా కేసముద్రం మండలానికి చెందిన చిలువేరు సమ్మయ్యగౌడ్ ఎన్నిక య్యా రు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన డివిజన్ కమి టీల ఎన్నిక ప్ర క్రియ అనం తరం సమ్మయ్యగౌడ్ ఎన్ని కను జిల్లా అధ్ యక్షుడు కు ర శ్రీని వాస్‌గౌడ్ ప్రక టిం చారు. కాగా తన ఎన్ని కకు సహకరించిన గోపా నాయ కులు, సభ్యు లందరికీ సమ్మ య్యగౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.



# లక్షల్లో ఖర్చు పెట్టారు, లక్షణంగా వదిలేశారు

## అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా మండల విద్యాశాఖ కార్యాలయం

## నిర్లక్ష్యపు నీడలో నిద్రపోతున్న అధికారులు




**దంతాలపల్లి, ప్రభాతవార్త:**
జిల్లాలో దంతాలపల్లి గ్రామాన్ని నూతన మండల కేంద్రంగా ఏర్పాటు చేసి వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు ప్రైవేట్ భవనాలను అద్దెకు తీసుకొని విధులను అధికారులు కొనసాగిస్తున్నారు. అయితే దంతాలపల్లి మండలంగా ఏర్పడ్డ తర్వాత మొట్టమొదటిగా గత మూడు సంవత్సరాల క్రితం సుమారు రూ.20 లక్షలతో మండల విద్యాశాఖ కార్యాలయమును అధికారులు నిర్మించారు. అయితే లక్షల్లో ఖర్చు పెట్టి నిర్మించిన కార్యాలయాన్ని విద్యాశాఖకు కేటాయించకుండా నిరుపయోగంగా ఉండడం వలన అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. దీంతో కొంతమంది మద్యం సేవించి మందుబాబులు రాత్రివేళలో విద్యాశాఖ కార్యాలయాన్ని మద్యం దుకాణంగా ఏర్పాటుచేసుకొని యథేచ్ఛగా వినియోగించుకొని ఖాళీ మందు బాటిళ్లను అక్కడే వదిలివేయడంతో విద్యాశాఖ కార్యాలయమా లేక మందు బాబులకు అడ్డాగా మారిన నిలయమా అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా విద్యాశాఖ ఉన్నతాధికారులు నిర్లక్ష్యాన్ని వీడి ఆ కార్యాలయాన్ని మండల విద్యాశాఖాధికారులకు అప్పగించాలని మండల ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

**జిల్లా విద్యాశాఖాధికారికి విన్నవించుకున్నాం : ఎంఈఓ రాములునాయక్**

గతంలోనే మండల కేంద్రంలో పూర్తయిన మండల విద్యాశాఖ కార్యాలయమును ఉపయోగంలోకి తీసుకురావాలంటే ఆ కార్యాలయాన్ని మండల విద్యాశాఖకు కేటాయించాలని జిల్లా విద్యాశాఖాధికారికి విన్నవించుకున్నామని మండల ఇంచార్జి విద్యాశాఖాధికారి రాములు నాయక్ తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

## కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**
ప్రజావాణిలో సమర్పించిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్య క్రమంలో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ప్రజల నుండి కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని తిరస్కరించిన పక్షంలో తిరస్కరణకు గల కారణాలను వివరంగా తెలుపుతూ అర్జిదారులకు తెలియజేయాలని సూచించారు. సోమవారం మొత్తం 98 దరఖాస్తులను అధికారులు స్వీకరించినట్లు ప్రజా కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపికైన ఆశ్రమ పాఠశాల విద్యార్థి

## మాడవి రాజును అభినందించిన ఉపాధ్యాయులు

**ములుగు, నవంబర్ 7, ప్రభాతవార్త :**
ములుగు మండలంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల కొత్తూ_రు రాయినిగూడెంలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి మాడవి జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపికయ్యారు. అక్టోబర్ 18, 19, 20 తేదీలలో ఐటిడిఏ ఏటూరునాగారం పరిధిలో జరిగిన రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీలలో పాల్గొని తన ప్రతిభను ప్రదర్శించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 27 నుండి 30 వరకు కిన్నెరసానిలో నిర్వహించబడుచున్న ఇంటర్ సొసైటీ లీగ్ జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొననున్నారు. కాగా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన రాజును పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్. రఘుశర్మ, టి. నాగేశ్వర్ రావు, ఎ. శ్యాం కుమార్, పి.డి.వి నారాయణ, కె. లక్ష్మయ్య, ఏ. నారాయణ, పి. శ్యామయ్య, డి. సారయ్య, డి. ప్రతాప్ సింగ్ పాల్గొన్నారు.



# ప్రజావాణి సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## అడిషనల్ కలెక్టర్ వై.వి గణేష్

## డీఆర్వో కూతాటి రమాదేవి



**ములుగు, నవంబర్ 7, ప్రభాతవార్త :**
ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అడిషనల్ కలెక్టర్ వై.వి గణేశ్, డీఆర్వో కూతాటి రమాదేవి అన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో 35 దరఖాస్తులు రాగా వాటిలో ధరణి భూ సమస్యలు వృద్ధాప్య పింఛన్లు, స్వయం ఉపాధి సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను అడిషనల్ కలెక్టర్, డీఆర్వో స్వీకరించారు. స్వీకరించిని దరఖాస్తులను ఎండార్స్ చేసి ఆయా శాఖల అధికారులకు పంపించారు. ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిపిఓ వెంకయ్య, సిపిఓ ప్రకాష్, జడ్పీ సీఈఓ ప్రసూనా రాణి, డీఏఓ గౌస్ హైదర్, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ తుల రవి తదితరులు పాల్గొన్నారు.

# ఓరుగల్లు నగరానికి కార్తీక శోభ

## కోటి దీపార్చనలతో మహిళల కోలాహలం

## భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

## అఖండ దీపారాధన కోసం పోటెత్తిన భక్తులు

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ**
కార్తీక మాసం సందర్భంగా అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రతియేట జరుపుకునే కార్తీకపౌర్ణమి పండుగ సందర్భంగా ఓరుగల్లు నగరం కోటి దీపారాధనలతో మహిళా భక్తజనాలతో కిటకిటలాడింది. నగరంలోని దేవాలయాల్లో ఉదయం నుండే కార్తీక మాసం సందర్భంగా మహిళలు దేవాలయాలకు పోటెత్తారు. ఓరుగల్లు నగరంలోని చారిత్రాత్మకమైన వేయిస్థంబాల దేవాలయం, భద్రకాళి దేవాలయం, వడ్డెపల్లి చెరువు సమీపన గల శివాలయంతో పాటు పద్మాక్షమ్మ ఆలయం భద్రకాళి చెరువు సమీపన సోమవారం కోటి దీపారాధనలతో మహిళలు కార్యక్రమంలో పాల్గొని దీపాలు వెలిగించడంతో నగరమంతా దేదివ్యమానంగా దీపార్చనలతో కలకలలాడింది. మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఇండ్లలో, ఆలయాల్లో రోజంతా పూజలతో ఉపవాసాలతో తమ భక్తిని చాటుకున్నారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీలు, అధికార యంత్రాంగం తగు ఏర్పాట్లు చేయగా భక్త ప్రజామండలి ఆధ్వర్యంలో వేయి స్థంబాల ఆలయంలో నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో భక్తజనాన్ని అలరించాయి. మండలంలో ఈ సందర్భంగా దేవాలయాలను స్థానక ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, జిల్లా యంత్రాంగం వెయ్యి స్థంబాల ఆలయంలో జరిగిన కార్యక్రమాల్లో హాజరై పూజలు నిర్వహించారు. శివాలయాలు మహిళా భక్త జనంతో పోటెత్తాయి.









# భక్తుల దీపాలే గుడి లైట్లు



**పర్వతగిరి, నవంబర్ 7, ప్రభాతవార్త**
పర్వతగిరి మండలం కొంకపాక గ్రామంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ఊరిలో ఉన్న శివాలయంకు పెద్ద ఎత్తున భక్తులు వస్తుంటారు. దాదాపు పది శతాబ్ధాల చరిత్ర కలిగిన శివాలయం కావడంతో ఊరు భక్తులే కాకుండా ఇతర ఊర్లలో నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున వస్తుంటారు. విద్యుత్ కాంతులతో వెలగాల్సిన గుడి బోసిపోయింది. భక్తులు తెచ్చే దీపాలే గుడికి విద్యుత్ కాంతులవుతున్నాయి. కార్తీక పౌర్ణమి అని తెలిసి కూడా కనీసం విద్యుత్ కాంతులు లేకపోవడంతో చీకట్లో భక్తులు ఇబ్బంది పడుతున్నారు. కనీసం సౌకర్యాలు లేవని గ్రామ పంచాయతీ పాలకవర్గంపై మండిపడుతున్నారు.